TIMES OF VARTHA (31-01-24)fff_times of varha main (13-2).qxd 1/31/2024 6:29 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | బుధవారం, 31 - జనవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 206 | పేజీలు 10 | వెల : 6/-

3లో..

తెలంగాణ బీసీ హక్కుల కోసం యునైటెడ్ పూలే ఫ్రంట్ (యుపిఎఫ్) ఆవిర్భావం

భారత జాగృతి సమన్వయంతో యునైటెడ్ పూలే ఫ్రంట్ ఉద్యమాలు

బీసీ సంఘాలు, మేధావులు, ప్రజాసంఘాలతో సంయుక్త కార్యాచరణ

ఫిబ్రవరిలో ఇందిరా పార్కు వద్ద మహాధర్నా

యునైటెడ్ పూలే ఫ్రంట్ మహాధర్నాకు రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలకు, ప్రజాసంఘాలకు ఆహ్వానం

ఫిబ్రవరి 5 నుంచి 10 వరకు అన్ని జిల్లాల్లో పూలే యునైటెడ్ ఫ్రంట్ రౌండ్ టేబుల్ సమావేశాలు

త్వరలో అన్ని జిల్లాల్లో ఫ్రంట్ కమిటీల నిర్మాణం

ప్రతి అసెంబ్లీకి రూ. కోటి

పంచాయతీలకే తాగునీటి నిర్వహణ

కష్ణా, గోదావరితో పాటు కొత్త రిజర్వాయర్ల వినియోగం

కనెక్టివిటి లేని గ్రామాలకు తారురోడ్లు

డ్వాక్రాలకు చేయూత

సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో వచ్చే వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కేవలం గోదావరి, కష్ణా నదుల నుంచే గాక, కొత్తగా నిర్మించిన మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక్‌సాగర్ రిజర్వాయర్ల నూ తాగునీటి అవసరాలకు వినియోగించు కోవాలని సూచించారు. అందుకు అనుగుణంగా కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు. దీంతో చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు తక్కువ ఖర్చుతో తాగునీటి సరఫరా సులభమవుతుందన్నారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి శాఖపై సమీక్ష చేశారు. గ్రామాల్లో తాగునీటి నిర్వహణ విధులను సర్పంచులకు అప్పగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇంటింటికీ నీళ్లను అందించే బాధ్యతను వాళ్లకే ఇవ్వాలని చెప్పారు. అందుకు అవసరమైన విధివిధానాలు తయారు చేయాలని అన్నారు. గ్రామాలకు రక్షిత మంచినీటిని సరఫరా చేసే బాధ్యత మిషన్ భగీరథ శాఖ తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో తాగునీటి నిర్వహణ, నల్లాలు, పైపులైన్ల నిర్వహణ మాత్రం సర్పంచులకే అప్పగించాలని చెప్పారు. ఇప్పటివరకు మిషన్ భగీరథలో చేపట్టిన ఇంట్రా విలేజ్ పనులు, ఇంటింటికీ నల్లా నీటిని సరఫరా చేసే నిర్వహణ ఎవరూ పట్టించుకోవటం లేదని వ్యాఖ్యానించారు.

'జవాబుదారీతనం లేదు'

గ్రామాల్లో తాగునీటి నిర్వహణ అంశం ఎవరి పరిధిలో లేదని అధికారులు సీఎంకు వివరణ ఇచ్చారు. జవాబుదారీతనం లేకపోతే గ్రామాల్లో తాగునీటి సమస్య పెరిగిపోతుందని సీఎం అన్నారు. వందకు వంద శాతం రాష్ట్రంలో ఇంటింటికీ నల్లా నీళ్లు ఇచ్చినట్టు గత ప్రభుత్వం చెప్పుకోవటంతో నష్టమే తప్ప లాభం లేకుండా పోయిందని సీఎం అన్నారు. దీంతో అవకాశమున్నా, కేంద్రం నుంచి జల జీవన మిషన్ నిధులు రాకుండా పోయాయని అన్నారు. అందుకే వాస్తవాలను దాచిపెట్టి గొప్పలకు పోవాల్సిన అవసరం లేదని అధికారులను అప్రమత్తం చేశారు. ఇప్పటికీ రాష్ట్రంలో చాలాచోట్ల తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారనీ, తండాలు, గూడేలు, అటవీ గ్రామాలకు నీళ్లు అందటం లేదన్నారు. ఎన్నికలప్పుడు తాను ఖానాపూర్‌కు వెళితే తాగునీటికి ఇబ్బంది పడుతున్నట్టు చాలా గ్రామాల ప్రజలు తన దష్టికి తెచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలకు, ఎన్ని హాబిటేషన్లకు తాగునీరు అందటం లేదో సమగ్రంగా సర్వే చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. నెలాఖరుతో సర్పంచుల పదవీకాలం ముగిసిపోతుందనీ,

మిగతా 10లో..

రూ. 37 వేల కోట్లు కేటాయించండి

బడ్జెట్‌లో ప్రాధాన్య ప్రాజెక్టులకు నిధులివ్వాలి

నీటిపారుదల శాఖ విజ్ఞప్తి

ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి ఉత్తమ్‌సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రానున్న ఆర్థిక సంవత్సరం (2024-25)లో నీటిపారుదల రంగానికి రూ.37 వేల కోట్లను కేటాయించాలని ఆ శాఖ ప్రతిపాదించింది. మంగళవారం నీటిపారుదల శాఖ బడ్జెట్ ప్రతిపాదనలపై అధికారులతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షించారు. 2024-25లో కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల నిమిత్తం రూ.14,462.17 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని, ఇది కాక రూ.3000 కోట్లను తెలంగాణ నీటి వనరుల అభివృద్ధి సంస్థ కింద తీసుకున్న రుణాలకు చెల్లింపులున్నాయని అధికారులు నివేదించారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో తక్కువ వ్యయంతో ఎక్కువ ఆయకట్టును సృష్టించేలా ప్రాజెక్టుల నిర్మాణాలను చేపట్టాలని నిర్ణయించుకున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు.

ఈ ప్రాజెక్టులకు ప్రాధాన్యం : శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్ (ఎస్ఎల్బీసీ) టన్నెల్ ప్రాజెక్టు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, నెట్టెంపాడు, రాజీవ్ బీమా, కోయిల్సాగర్, నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం, చిన్నకాళేశ్వరం (ముక్తేశ్వర్), మొడికుంటవాగు, సీతారామ ఎత్తిపోతల పథకం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం,

మిగతా 10లో..

నేటి నుంచి పార్లమెంట్

న్యూఢిల్లీ : పార్లమెంట్ బడ్జెట్ సెషన్ బుధవారం ప్రారంభం కానున్నది. పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించనున్నారు. సభా కార్యక్రమా లు సాఫీగా సాగేలా సహకరించవలసిందిగా ప్రతిపక్షాలకు ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ప్రస్తుత లోక్‌సభకు ఇదే చివరి సెషన్ కాబోతున్నది. కేం ద్ర ఆ ర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న మధ్యంతర బడ్జెట్ ప్రతిపాదించ నున్నారు. ఏ ప్రిల్,మే నెలల మధ్య లోక్‌సభ ఎన్నికలు జరిగే అ వకాశం ఉంది.ఎన్నికలదరిమిలా కొత్త ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తరువాత పూర్తి బడ్జెట్ ను ప్రవేశపెడుతుంది. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఈ సెషన్‌కు ముందు మంగళవారం పార్లమెంట్‌లోని రాజకీయ పార్టీల సభా నేతల

మిగతా 10లో..

8లో..

కాంగ్రెస్ ప్రభుత్వానిది 'వంట అయినంక గరిటె తిప్పినట్లు' ఉంది.!

ఉద్యోగ భర్తీ ప్రక్రియను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేస్తే..

కాంగ్రెస్ ప్రభుత్వ ఘనతగా నియామక పత్రాల జారీ పేరిట హడావుడి చేస్తుండటం దౌర్భాగ్యం

వైద్యారోగ్య మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

ఎమ్మెల్సీల ప్రక్రియపై స్టేటస్‌కో

హైకోర్టు మధ్యంతర ఆదేశాలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకాల వివాదంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం దాసోజు శ్రవణ్ కుమార్, కుర్ర సత్యనారాయణలను నియమించాలని సిఫార్సు చేస్తే అందుకు గవర్నర్ నిరాకరించారు. ఇద్దరిని నియమించాలన్న ప్రతిపాదనలను తిరస్కరించారు. ఈ నేపథ్యంలో గవర్నర్ చర్యను సవాల్ చేస్తూ వారిద్దరూ వేసిన పిటిషన్లు హైకోర్టులో విచారణలో ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన కోదండరామ్, అమిర్ అలీ ఖాన్‌ల పేర్లను గవర్నర్ ఆమోదించారు. వీళ్లిద్దరూ ప్రమాణ స్వీకారం చేయబోయే దశలో హైకోర్టు మంగళవారం స్టేటస్‌కో అర్డర్ జారీ చేసింది. ఫిబ్రవరి 8న జరిగే విచారణ వరకు స్టేటస్‌కో (యథాతథస్థితి) ఉత్తర్వులు అమల్లో ఉంటాయని ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరథే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ మంగళవారం వెల్లడించింది. ప్రధాన పిటిషన్లు విచారణలో ఉండగా గవర్నర్ నియామక ప్రక్రియ కొనసాగింపుపై హైకోర్టు సందేహాలను వ్యక్తం చేసింది. గత విచారణ సమయంలో వాదప్రతివాదులు నియామక ప్రక్రియ విషయంలో ముందుకు వెళ్లబోమని హామీ ఇచ్చారనీ, ఇది కోర్టు రికార్డుల్లో కూడా ఉందనీ, ఇలాంటి పరిస్థితుల్లో నియామకాల విషయంలో ముందుకు ఎలా వెళాతారని ప్రశ్నించింది. దీనిపై అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి స్పందిస్తూ, ఆ హామీ 24వ తేదీన జరిగిన విచారణలో పొడిగించలేదని చెప్పారు. హామీ కొనసాగించాలని పిటిషనర్లు కూడా కోరలేదన్నారు. హామీ కొనసాగలేదనీ, మధ్యంతర ఉత్తర్వులు కూడా లేవని అందుకే గవర్నర్ నియామకాల విషయంలో ముందుకు వెళ్లారని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయ్యిందనీ, ఎలక్షన్ నోటిఫికేషన్ వెలువడ్డాక కోర్టులు జోక్యం చేసుకునే అవకాశం లేదని సుప్రీంకోర్టు రూలింగ్ ఉందని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయ్యిందంటే కోర్టులు జోక్యం చేసుకునేందుకు వీల్లేదని వాదించారు. పబ్లిక్ రిప్రజెంటేషన్ యాక్ట్ రూల్స్ ప్రకారం ఎన్నికల నోటిఫికేషన్‌ను నిలుపుదల

మిగతా 10లో..

మోడీని నిలువరించడం కాంగ్రెస్‌కే సాధ్యం

కాంగ్రెస్, కమలం ఒక్కటే అనడం సిగ్గుమాలిన చర్య

ఫిబ్రవరి 2న ఇంద్రవెల్లిలో పార్లమెంటు ఎన్నికల శంఖారావం

ఎంపీ అభ్యర్థులను నిర్ణయించే అధికారం ఖర్గేకు అప్పగిస్తూ టీపీసీసీ తీర్మానం

మార్చి 3 వరకు దరఖాస్తులు : టీపీసీసీ అధ్యక్షులు, సీఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దేశంలో మోడీని నిలువరించడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని టీపీసీసీ అధ్యక్షులు, సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బీజేపీతో ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మతం పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ సర్కారు అధికారంలోకి వచ్చాక రూ.100 లక్షల కోట్లు అప్పు చేసి, ప్రపంచంలోనే ఇండియాను దివాళా తీసే దేశంగా నిలబెట్టారని విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో రేవంత్ అధ్యక్షతన టీపీసీసీ ఎన్నికల కమిటీ సమావేశమైంది. తాజా రాజకీయ పరిస్థితులు, పార్లమెంటు

మిగతా 10లో..

హెటిరో పార్థసారథికి విలువైన భూములు

గతప్రభుత్వ కేటాయింపులను రద్దు చేసిన ప్రభుత్వం

జీవో 140ని రద్దు చేస్తూ ఆదేశాలు

గత హైకోర్టు సూచనల మేరకు నిర్ణయం

హైదరాబాద్: హెటిరో అధినేత,బిఆర్ఎస్ ఎంపి పార్థసారథిరెడ్డికి సంబంధించిన సంస్థలకు కేటాయించిన భూములపై తెలంగాణ ప్రభుత్వం మంగళవారం సంచలన నిర్ణయం తీసుకుంది. బీఆర్ఎస్ ఎంపీ పార్థసారథి రెడ్డికి తెలంగాణ ప్రభుత్వం గట్టి షాక్ ఇచ్చింది. హెటెరో సంస్థల అధిపతిగా ఉన్న ఆయనకు ఆస్పత్రి నిర్మాణానికి అంటూ పదిహేను ఎకరాల అత్యంత ఖరీదైన భూమిని 30 ఏళ్ల లీజుకు గత ప్రభుత్వం కేటాయించింది. ఈ లీజు ఒప్పందాన్ని రద్దు చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం

ఖానమేట్‌లో సాయిసింధూ ఫౌండేషన్‌కు 15 ఎకరాలు కేటాయింపు చేస్తూ

మిగతా 10లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 31-01-2024

స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళులు

ఐ.డీ.ఓ.సీ లో సంస్మరణ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకుంటూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ నేతృత్వంలో సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే ధృడ సంకల్పంతో, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 3న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నూతన జాతీయ విద్యా విధానం 2020ను రద్దు చేయాలని ఫిబ్రవరి 3న ఢిల్లీ జంతర్ మంతర్ లో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ పి.డి.ఎస్.యూ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ముందు చలో ఢిల్లీ బ్రోచర్స్ ను విడుదల చేసారు. అనంతరం జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ ఎన్ ఈ పి 2020 రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుందని, న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020లో నేడు ఉన్న అకాడమిక్ స్ట్రక్చర్ మార్చి 5ం3ం3ం4 ని తీసుకొచ్చినారని,దీని ద్వారా విద్యార్థులకి ఐడియాలాజికల్ ఫ్రేమ్ వర్క్ దెబ్బతింటుందని, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఈ విధానానికి అలవాటు పడలేక చదువులు మధ్యలో ఆపివేసే ప్రమాదం ఉందన్నారు.నాలుగు సంవత్సరాల డిగ్రీ లో డ్రాప్ అవుట్ పెరిగే ప్రమాదం ఉందని, ప్రైవేటు విదేశీ యూనివర్సిటీలు మన దేశ విద్య రంగాన్ని కబలిస్తున్నాయని, దుర్మార్గమైన న్యూ ఎడ్యుకేషన్ పాలసీకి వ్యతిరేకంగా పోరాడాలని, దీనికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 3న విద్యార్థులు, మేధావులు, టీచర్లు ఢిల్లీ జంతర్ మంతర్ లో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తే.యూ పి.డి.ఎస్.యూ కార్యదర్శి జయంతి కమిటీ సభ్యులు రవీందర్, అక్షయ్, ఆకాష్, మోహిత్, వంశీ, రామకృష్ణ , ప్రవీణ, వివేకా వర్ధిని, నవ్య, రేణుక, అనూష, రాకేశ్, రాము,తదితరులు పాల్గొన్నారు.

"పారిశుద్ధ్య కార్మికులు" లేకుంటే..అభివృద్ధే లేదు

హుస్నాబాద్ పట్టణాన్ని స్వచ్ఛతలో ముందు ఉంచాలి...

పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించిన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్...

టైమ్స్ ఆఫ్ వార్త ః- సిద్దిపేట జిల్లా ప్రతినిధి.

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో భాగంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజున పారి శుద్ధ్య కార్మికులకు సన్మాన కార్య క్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హాజర య్యారు. ఇట్టి కార్య క్రమంలో మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, పురపాలక సంఘ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న మరియు మునిసిపల్ పాలకవర్గంతో కలిసి పారిశుద్ధ్య కార్మి కులందరికీ బట్టలు పంపిణీ చేసి,పూల మాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ...హుస్నాబాద్ పట్టణాన్ని రానున్న రోజుల్లో కూడా స్వచ్ఛతలో ముందు ఉంచాలని, జాతీయ స్థాయిలో హుస్నాబాద్ ను స్వచ్ఛ హుస్నాబాద్ గా మార్చాలని కార్మికులను మరియు పట్టణ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ అనిత రెడ్డి, కమిషనర్ రాజశేఖర్, పురపాలక సంఘ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, అధికారులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

"పొన్నాల" మోడల్ పోలీసు కన్వెన్షన్ సెంటర్ సందర్శన

ఐ సిఏఆర్ హెడ్ క్వార్టర్ లోని ఆయుధాల గదిలో ఉన్న తుపాకులను పరిశీలించిన..

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఐపీఎస్...

టైమ్స్ ఆఫ్ వార్త ః- సిద్దిపేట జిల్లా ప్రతినిధి.

సిద్దిపేట పట్టణం పొన్నాల గ్రామ శివారులో ఉన్న పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ను పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఐపీఎస్ మంగళవారం రోజున సందర్శించారు.ఈ సందర్భంగా మెయిన్ ఆల్, డైనింగ్ హాల్, కిచెన్, వెనుకాల ఉన్న ఓల్డ్ సిపి ఆఫీస్, పార్కింగ్ ప్రదేశాలను కూడా పరిశీలించారు.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...ఏ జిల్లాలో లేని విధంగా సిద్దిపేట జిల్లాలో పోలీస్ పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ను అద్భుతంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్మించడం జరిగిందని కొనియాడారు. మెయింటెనెన్స్ బాగా ఉందని ఏ చిన్న రిపేర్ వచ్చిన వెంటనే బాగు చేయించాలని వెల్ఫేర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ధరణి కుమార్ కు సూచించారు. పోలీస్ వెల్ఫేర్ లో భాగంగా పోలీస్ కన్వెన్షన్ సెంటర్ నుండి వచ్చే ఆదాయంలో ఇప్పటివరకు 64 మంది పోలీస్ అధికారులకు సిబ్బందికి కలసి 32,30,000/- లక్షల రూపాయలు వెల్ఫేర్ లోన్ ఇవ్వడం జరిగిందన్నారు. విధి నిర్వహణలో ఉన్న ప్రతి పోలీస్ అధికారి యొక్క వెల్ఫేర్ కు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ను పెళ్లిలకు పేరంటాలకు ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం సిద్దిపేట పట్టణం పెద్ద కోడూర్ గ్రామ శివారులో ఉన్న సిఏఆర్ హెడ్ క్వార్టర్ ను పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్ సందర్శించారు. ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. తదనంతరం ఆయుధాల రూమ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ల ఆఫీసులు, డాగ్ కెనాల్ రూమ్స్, బీడీటీమ్ రూమ్, ఎంటీ సెక్షన్ రూమ్, లను మరియు,ఆయుధాల గదిలో ఉన్న తుపాకులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి ఆఫీసును సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో ఉన్న ప్రతి సెక్షన్ ను ఆహ్లాదకరమైన వాతావరణంలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అంకితభావంతో విధులు నిర్వ హించాలని సూచించారు.విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచే అధి కారులకు సిబ్బందికి రివార్డులు అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీలు రాంచందర్ రావు,సుభాష్ చంద్రబోస్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణ చందర్, రాజేష్,ధరణి కుమార్, ప్రసాద్, రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్లు సాయి చరణ్, రోహిత్, వెంకట్ రమణ రంజిత్, బాలకృష్ణ, సురేష్, పుష్ప, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ వర్ధంతి..ఘన నివాళి అర్పించిన

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ, ఐపీఎస్...

టైమ్స్ ఆఫ్ వార్త ః- సిద్దిపేట జిల్లా ప్రతినిధి.

భారత స్వతంత్ర పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరిస్తూ గాంధీ వర్ధంతి సందర్భంగా కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ, ఐపీఎస్, గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి,రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...నేటి మన స్వాతంత్రం మన స్వేచ్ఛ ఆనాటి వీరుల అసమాన త్యాగఫలం,ఆ మహానుభావుల మహా ప్రసాదం,దేశ స్వాతంత్ర్య కొరకు త్యాగాలు చేసిన అమర వీరులకు మనం ఎల్లవేళలా స్మరిస్తూ వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ శ్రమించడమూ, సేవా దృక్పథమూ, ఆధ్యాత్మిక దృక్కోణమూ మన జీవితంలో ప్రధానాంశాలు అంశాలుగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ అందె శ్రీనివాసరావు, అడిషనల్ డీసీపీ లా%ఉ% ఆర్డర్ ఎస్ మల్లారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ ధరణి కుమార్, ప్రసాద్, ఏఓ యాదమ్మ, సూపరిండెంట్లు ఎస్.కె జమీల్ అలీ,మమ్మద్ ఆజాద్, మమ్మద్ ఫియాజుద్దీన్, మరియు కార్యాలయ సిబ్బంది అధికారులు కలసి పుష్పాలు వేసి నివాళులర్పించి భారత స్వతంత్ర పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయుల అమరవీరులు త్యాగాలను స్మరిస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని ఉదయం 11:00 గంటలకు కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో 2 నిమిషాలు మౌనం పాటించాడం జరిగింది.

మహాత్మా గాంధీ కి ఘనమైన నివాళులు

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

స్వాతంత్ర్య సంగ్రామంలో భారత దేశం కోసం ప్రాణాల ర్పించిన పూజ్య నీయులు బాపూజీ మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ మంగళ వారం సమీకృత జిల్లా అధి కారుల భవన సముదాయం సమా వేశం మంది రంలో అమర వీరుల స్మృ త్యర్థం కార్య క్రమాన్ని నిర్వహించారు. అమరులైన ఎందరో మహానుభావుల అమర వీరుల స్మృత్యర్థం ప్రతి సంవత్సరం జనవరి, 30 న అమర వీరుల స్మృత్యర్థం దినోత్సం సందర్భంగా కలెక్టర్ అధికారులతో కలిసి 2 నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్ర పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం జనవరి 30 వ తేదీన గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండు నిముషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బారత స్వతంత్ర పోరాటం లో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అమరులై త్యాగధనులుగా నిలిచారన్నారు.వారి త్యాగాలను స్మరిస్తూ భావి తరాలకు తెలియజేయడం మన బాధ్యత అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా అమరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సవ్, డేవిడ్, ఏ.ఓ. వెంకటరమణ, కలెక్టరేట్ సిబ్బంది , జిల్లా అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో రక్షిత మంచినీటి ప్లాంట్ ఏర్పాటు

జ్యోతిష్మతి ఇంజనీరింగ్ విద్య సంస్థల అధిపతి జువ్వాడి విజయసాగర్ రావు పాఠశాలకు ఆర్ ఓ వాటర్ ప్లాంట్ వితరణ....

ప్రారంభించిన తోటపల్లి సర్పంచ్ బోయినపల్లి నర్సింగరావు...

టైమ్స్ ఆఫ్ వార్త ః- సిద్దిపేట జిల్లా ప్రతినిధి.

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం తోటపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక సర్పంచ్ బోయినపల్లి నర్సింగరావు విజ్ఞప్తి మేరకు జ్యోతిష్మతి ఇంజనీరింగ్ విద్య సంస్థల అధిపతి జువ్వాడి విజయ సాగర్ రావు,పాఠశాలకు వారు వాటర్ ఆర్ ఓ ప్లాంట్ ను వితరణ చేశారు. వాటర్ ప్లాంటును సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏంబరి మమత సతీష్ ఎంపిటిసి నలగొండ లక్ష్మి నర్సయ్య వార్డు సభ్యులు పొలవెని రాములు, ఉట్ల వెంకటస్వామి,రేవోజు శ్రీను సొల్లు స్వర్ణలత సంపత్ గ్రామ ప్రజలు యువకులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గన్నారు.

వంద ఫీట్ల రోడ్డు మార్గాన్ని సర్వే చేపిస్తాం

అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వినాయక్ నగర్ నుంచి గాయత్రి నగర్, చంద్ర నగర్, రేడియో స్టేషన్, నాగారం... అక్కడి నుంచి ఖిల్లా మీదుగా బోధన్ రోడ్డు వరకు మాస్టర్ ప్లాన్ లో పొందుపరిచిన 100 ఫీట్ల రోడ్డును సర్వే చేయించి ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని అంచనా వేయించి బాధితులను ఆదుకుంటానని, సంబంధిత అధికారులతో చర్చించి న్యాయం చేస్తానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాస్టర్ ప్లాన్ బాధితులకు హామీ ఇచ్చారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ నిజామాబాద్ మాస్టర్ ప్లాన్ బాధితుల కమిటీ ఎమ్మెల్యేను కలిసారు. 100 ఫీట్ల రోడ్డు మార్గం మూలంగా అనేకమంది పేద, మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా నష్టపోయి రోడ్డు పాలవుతారని, ఆ రోడ్డును మాస్టర్ ప్లాన్ నుంచి తీసివేయాలని అర్బన్ ఎమ్మెల్యేకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 100 ఫీట్ల రోడ్డు మూలంగా నష్టపోతున్న వారందరితో, అధికారులతో ఒక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ప్లాన్ బాధితుల కమిటీ కన్వీనర్ కే. రామ్మోహన్రావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంకర్ లక్ష్మీనారాయణ, నాయకులు కిషన్, రాములు, పుండరీకం, రాజు, సతీష్, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 31-01-2024

తెలంగాణ బీసీ హక్కుల కోసం యునైటెడ్ పూలే ఫ్రంట్ (యుపిఎఫ్) ఆవిర్భావం

భారత జాగృతి సమన్వయంతో యునైటెడ్ పూలే ఫ్రంట్ ఉద్యమాలు

బీసీ సంఘాలు, మేధావులు, ప్రజాసంఘాలతో సంయుక్త కార్యాచరణ

ఫిబ్రవరిలో ఇందిరా పార్కు వద్ద మహాధర్నా

యునైటెడ్ పూలే ఫ్రంట్ మహాధర్నాకు రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలకు,ప్రజాసంఘాలకు ఆహ్వానం

ఫిబ్రవరి 5 నుంచి 10 వరకు అన్ని జిల్లాల్లో పూలే యునైటెడ్ ఫ్రంట్ రౌండ్ టేబుల్ సమావేశాలు

త్వరలో అన్ని జిల్లాల్లో ఫ్రంట్ కమిటీల నిర్మాణం

పూలే విగ్రహం సాధన ఆరంభం మాత్రమే...

బీసీ హక్కుల కోసం సుదీర్ఘ పోరాటం చేస్తాం

భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసిన అన్ని బీసీ సంఘాల నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

అసెంబ్లీలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ సాధన కోసం మేధావులు, బీసీ సంఘాలు, ప్రజాసంఘాలతో కలిసి భారత జాగృతి చేపట్టిన ఉద్యమాన్ని సంఘీభావంగా అన్ని బీసీ సంఘాల నాయకులు ఆ సంస్థ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవితను మంగళవారం హైదరాబాద్‌లో కలిసి అభినందించారు. ఇప్పటికే రూపొందించిన కార్యాచరణ పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ బీసీ హక్కుల కోసం ఫ్రంట్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దాంతో సుదీర్ఘ చర్చలు జరిపి బీసీ డిమాండ్ల పరిష్కారం కోసం యునైటెడ్ పూలే ఫ్రంట్ పేరిట ఉద్యమాలు చేపట్టాలని అంద రు కలిసి నిర్ణయించారు. భారత జాగృతి సమన్వయంతో యునైటెడ్ పూలే ఫ్రంట్ పేరిట ఉద్యమాలు చేపడుతామని పేర్కొన్నారు. కార్యాచరణలో భాగంగా ఫిబ్రవరి రెండో వారం లో హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద మహాధర్నా చేపట్టాలని నిర్ణయించారు. దీనికి అన్ని బీసీ సంఘాలు, ప్రజా సంఘాలను ఆహ్వానిస్తామని ప్రకటించారు. అసెంబ్లీలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ సాధన కోసం ఫిబ్రవరి 5 నుంచి 10వ తేదీల మధ్య అన్ని జిల్లాలతో పాటు విశ్వ విద్యాలయాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వంపై క్షేత్రస్థాయి నుంచి ఒత్తిడి పెంచ డానికిగానూ ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యేకు ఫ్రంట్, జాగృతి ప్రతినిధులు వెళ్లి వినతి పత్రం అందించాలని నిర్ణయం తీసుకున్నారు. ఏప్రిల్ 11న పూలే జయంతిలోగా ప్రభుత్వం నుంచి సానుకూల నిర్ణయం రావాలని డిమాండ్ చేశారు. అనంతరకాలంలో కులగణన, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తదితర బీసీ డిమాండ్ల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తామని ఫ్రంట్ నాయకులు ప్రకటించింది. మంగళవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్సీ కవితను కలిసిన వారిలో బీసీ నాయకులు వీ. ప్రకాశ్, గట్టు రామచందర్ రావు, పల్లె రవికుమార్ గౌడ్, జూలూరి గౌరిశంకర్, ఆంజనేయులు గౌడ్, గెల్లు శ్రీనివాస్, దూదిమెట్ల బాలరాజ్ గౌడ్, విప్లవ్ కుమార్, రాజారాం యాదవ్, సర్దార్ రవీందర్ సింగ్, దావ సురేశ్, మఠం బిక్షపతి భారత జాగృతి నాయకులు రాజీవ్ సాగర్, నవీన్ ఆచారి, పద్మశాలి సంఘం నాయకుడు బొల్ల శివశంకర్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని భారత జాగృతి డిమాండ్ చేసిన మరునాడే సీఎం రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి బీసీల జనగణన, రిజర్వేషన్లపై చర్చించారని గుర్తు చేశారు. 9 తీర్మానాలకు విశేష స్పందన వస్తోందని, మంత్రులు తమపై విమర్శలు చేస్తున్నారంటే బీసీ ఎజెండాపై కదలిక వస్తున్నట్లు అర్థమని స్పష్టం చేశారు. తమ డిమాండ్లకు గానూ బీఆర్ఎస్ తో పాటు సీపీఐ, సీపీఐ ఎంఎల్ వంటి వామపక్ష పార్టీల నుంచి మద్దతు లభించిందని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే దాదాపు 9 నెలల పాటు అలుపెరగకుండా ఉద్యమించి అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటును సాధించుకున్నామని వివరించారు. అంబేద్కర్ విగ్రహాన్ని సాధించిన భారత జాగృతి సంస్థ పూలే విగ్రహం కోసం కూడా పోరాటం చేసి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 13వ బుద్ధిస్ట్ కౌన్సిల్ సమావేశానికి ఆహ్వానం ఈనెల 10, 11వ తేదీల్లో నాందేడ్ జిల్లా కినావట్ లో నిర్వహించనున్న 13వ బుద్ధిస్ట్ కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యి సమావేశాలను ప్రారంభించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బౌద్ధ ధర్మ పరిషత్ ఆహ్వానం పలికింది. ఈ మేరకు మంగళవారం నాడు పరిషత్ నాయకులు ఎమ్మెల్సీ కవితను కలిసి ఆహ్వానాన్ని అందించారు

తిప్పాపూర్ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

టైమ్స్ ఆఫ్ వార్త భిక్కనూర్ కామారెడ్డి

భిక్నూర్ మండలం తిప్పాపూర్ గ్రామంకు చెందిన సర్పంచ్ నాచారం శ్యామయ్య బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి మహ మ్మద్ అలీ షబ్బీర్ ఆధ్వర్యంలో చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి షబ్బీర్ అలీ ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎన్ ఆర్ ఐ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కుంట లింగారెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు ధర్మయ్య, పాల్గొన్నారు.

దేశ మహాత్ముల సేవలు మరువ లేనివి

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

దేశ స్వాతంత్ర్యం కోసం సర్వస్వం త్యజించి పోరాడి అసువులు బాసిన ఎందరో మహానుభావుల పుణ్యఫలంగా మనము ఈ రోజు స్వేచ్ఛ దేవాయువులు పీల్చగలుగుతున్నామని, ఈ సందర్భంగా వారి చిరస్మరనీయ సేవలు స్మరించుకొని, వారి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ సహాయనిరాకరణ, సత్యాగ్రహమనే ఆయుధాలతో అహింసా మార్గంలో స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి ప్రాణాలర్పించిన అమరవీరుల సేవలు, వారి త్యాగాలను స్మరించుకొని రెండు నిముషాలు మౌనం పాటించుటకు ప్రతి ఏటా ఈ రోజు సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఆ మహానీయుల ఆత్మ శాంతికై అధికారులు, ఉద్యోగులు రెండు నిముషాలు మౌనం పాటించారు. సరిహద్దులు లేని అఖండ భారత దేశ నిర్మాణానికి ఆనాటి మహా వీరులు ఐక్యతతో పోరాడి ప్రాణ త్యాగం చేశారన్నారు. దేశ ఆర్థికాభివృద్ధి, సామాజిక స్వేచ్ఛ కావాలనే దృఢ సంకల్పంతో 1905 కాలంలోనే యువత అంకితభావంతో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని, వారి త్యాగాలను ముందు తరాలకు తెలియజేయవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. మనం కూడా దేశాభివృద్ధిలో భాగస్వాములయి సేవ చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్ర మోహన్, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కోహెడ మండల మెడికల్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా పిస్క శ్రీనివాస్ ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త ;- సిద్దిపేట జిల్లా ప్రతినిధి.

సిద్దిపేట జిల్లా కోహెడ మండల మెడికల్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా శివరామకృష్ణ మెడికల్ షాప్ తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన పిస్క శ్రీనివాస్ మంగళవారం రోజున నియ మితు లయ్యారు.వారికి మెడికల్ షాప్స్ యూనియన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకున్నారు..

మున్సిపల్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఐఎఫ్టియు, సిఐటియు, ఎఐటియుసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ల ఆధ్వర్యంలో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ కి సమ్మె నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా ఈ సంఘాల బాధ్యులు ఏ. రమేష్ బాబు, ఎం. సుధాకర్, పి. నర్సింగ్ రావు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికులు కూడా సమ్మెలో పాల్గొంటారని తెలియజేశారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని, తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాలకులు మున్సిపల్ కార్మికులను సత్కరిస్తూ శాలువాలు కప్పి పొగడ్తల్లో ముంచెత్తుతున్నారే తప్ప, వారికి తగిన విధంగా జీతాలు పెంచలేదని ఆరోపించారు. ఏపీలో మున్సిపల్ కార్మికులకు నెలకు రూ.21000/- లు, ఇతర అలివేన్సులతో ఐదు వేలు మొత్తం కలిపి రూ.26,000/- చెల్లిస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం రూ.15600/- మాత్రమే చెల్లిస్తున్నారన్నారు.కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, ఎన్.ఎం.ఆర్ కార్మికులకు పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ వర్కర్లకు ఇస్తున్న సౌకర్యాలను కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు కూడా కల్పించాలన్నారు. ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ల నాయకులు కే. భూపతి, డి. కిరణ్, హన్మండ్లు, మదారి, యశ్వంత్, భూమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజు రక్తదానం చేసిన కాచాపూర్ యువకుడు

-రక్తదానంలో ముందున్న కాచాపూర్ గ్రామస్తులు

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి పట్టణంలో ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు కామారెడ్డి మండలం కేంద్రానికి చెందిన మౌనిక అనే గర్భిణీకి ఏ పాజిటివ్ రక్తం అవసరం కాగా వారి కుటుంబ సభ్యులు కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాకులను సంప్రదించారు. భిక్నూర్ మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన భూమని సంజీవ్ కు సమాచారం యిచ్చారు. ఒక్క ఫోన్ తో స్పందించి వెంటనే వచ్చి రక్తదానం అందించారు. సకాలంలో స్పందించి రక్తదానం చేసిన భూమని సంజీవ్ ను సేవా సమితి నిర్వహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ లు అభినందించారు. ఈ సందర్భంగా రక్తదాత మాట్లాడుతూ నా పుట్టినరోజున రక్తదానం చేసి రెండు ప్రాణాలను కాపాడడం ఎంతో ఆనందంగా ఉందని, కాచాపూర్ యువత ఎప్పుడు కూడా రక్తదానంకు ముందుంటుందని అన్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన సేవా సమితి నిర్వహకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కోట గల్లి దుర్గమ్మ ఆలయంలో అన్నదాతలకు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని కోట గల్లీలో గల కోట దుర్గమ్మ ఆలయంలో అన్నదాతలైనటువంటి యు. కాశీనాథ్ గోల్డెన్ సిల్వర్ మర్చంట్ యజమాని ఉప్పరి కాశీనాథ్ దంపతులు లక్ష్మీ లను ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రతి మంగళవారం ఆలయంలో అన్నదాతలుగా నిలిచిన దంపతులకు వారు ఘనంగా సత్కరించారు. కో ట దుర్గమ్మ ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా దుర్గమ్మ ఆశీర్వాదం ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మాత స్వాములు, కాలనీవాసులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

సి.పి.యస్ ను రద్దు చేయిస్తాం.

ఉద్యోగులకు మంచి రోజులు.

యస్.టి.ఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దేవరకొండ సైదులు .

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

30-01-2024 చింతకాని మండలంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయులు మరియు విద్యారంగ సమస్యలు తెలుసుకుంటూ యస్.టి.ఎఫ్ చేపట్టిన క్యాంపెయినలో భాగంగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి దేవరకొండ సైదులు మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయులకు శాపంగా ఉ న్న సి.పి.యస్‌ను రద్దు చేయుటకు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒప్పిస్తామని అన్నారు.ఉద్యోగ,ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలైన 317 జి.ఓ ను సమీక్షించి బాధితులకు న్యాయం చేయాలని, ఆగిపోయిన ప్రమోషన్లు బదిలీలకు ఆటంకంగా ఉన్న టెట్ సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని,పండిట్ల అప్గ్రేడేషన్ కోసం చర్యలు చేపట్టాలని,పెండింగ్లో ఉన్న డిఏలు మరియు ఏరియర్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో యస్.టి.ఎఫ్ చింతకాని మండల బాధ్యులు కంచుమర్తి పుల్లయ్య, కరీముల్లా, పాశం శ్రీనివాస్, సత్యనారాయణ మరియు రాష్ట్ర జిల్లా బాధ్యులు మహాబూబ్ అలీ,కోటా రెడ్డి, వెంకన్న, మహాబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దుప్పటి రవికుమార్ పాల్గొన్నారు.

వలస కార్మికులను మోటివేట్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని తిర్లాపురం గ్రామంలో వేరే రాష్ట్రం నుంచి వచ్చినటువంటి వలస కూలీల పిల్లలను ఈ ఓ ఆర్ డి మల్లెల రవీంద్ర ప్రసాద్ ,సర్పంచ్ రమాదేవి ,గ్రామ కార్యదర్శి రాధిక ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబురావు ,ఉ పాధ్యాయులు అఫ్జల్ జానీ ,సుంకర స్వాతి తదితరులు పాఠశాలకు మోటివేట్ చేసి రప్పించారు.

ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు పొరపాట్లు లేకుండా నిర్వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

ఫిబ్రవరి 1 నుండి 15 వరకు మూడు దపాలలో జరిగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, చీఫ్ సూపెరింటెండెంట్లు, శాఖపర అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెట్లు, శాఖపర అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతూ ఫిబ్రవరి 1 నుండి 15 వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9 నుండి 1 గంట వరకు మధ్యాన్నం 2 నుండి 5 గంటల వరకు రెండు సెషన్లలో నిర్వహింపబడతాయని, ఇందుకు సంబంధించి అందజేసిన మార్గదర్శాకల మేరకు పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. అభ్యర్థులు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చూడాలన్నారు. థియరీ పరీక్షలు ఫిబ్రవరి 28 నుండి మార్చ్ 14 వరకు జరుగుతాయన్నారు. ఇట్టి పరీక్షల నిర్వహణకు కామారెడ్డి, బిచ్కుంద, బాన్సువాడలలో 50 కేంద్రాలలో నిర్వహించనున్నామన్నారు. పరీక్షా కేంద్రాలలో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, వాటి నిఘాలో పరీక్షా పేపర్లు ఓపెన్ చేయాలన్నారు. నిబంధనల మేరకు ఓ.ఏం.ఆర్. షీట్ విద్యార్థులకు అందజేస్తూ హాజరు రికార్డ్ చేయాలని అన్నారు. మాల్ ప్రాక్టీస్, మానవ తప్పిదాలు జరగకుండా చూడాలని, ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనుటకు సిద్ధంగా ఉండాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, పరీక్షా కేంద్రాల చుట్టూ పోలిసు బందోబస్త్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కారక్రమంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం, ఎగ్జామినేషన్ కమిటీ సభ్యులు శ్రీనాథ్, నాగేశ్వరయ్య, చీఫ్ సూపెరింటెండెంట్లు, శాఖాధికారులు పాల్గొన్నారు.

నాగులవంచలో మహాత్మాగాంధీ వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా నాగులవంచ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పెద్దలు ఆలస్యం బసవయ్య ఆధ్వర్యంలో పూలు వేసి2 నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 31-01-2024

కుష్టు వ్యాధి రహిత సమాజాన్ని సాధిద్దాం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కుష్టు వ్యాధిపై అవగాహన పెంచుకొని, వ్యాధిగ్రస్తులు సరైన చికిత్స పొందుతూ, కుష్టు వ్యాధి రహిత సమాజాన్ని సాధిద్దామని పట్టణ వైద్యాధికారి డాక్టర్ రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మండలంలోని అందుగులపేట గ్రామపంచాయతీలో జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఎంపిపి గుర్రం మంగ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పట్టణ వైద్యాధికారి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ, మైకో బ్యాక్టీరియా లేప్రే వచ్చే వ్యాధి కుష్టు వ్యాధి అని, ఇది అంటువ్యాధి కాదని, చర్మానికి, నరులకు నరాలకు

సోకుతుందని వివరించారు. కుష్టు వ్యాధి చాలా నెమ్మదిగా పెరిగి, వ్యాధి లక్షణాలు బహిర్గతం కావడానికి సగటున మూడు నుంచి ఐదు సంవత్సరాల సమయం పడుతుందని, ఇది ఎవరికైనా రావచ్చని, ఇటువంటి లింగ భేదం ఉండదన్నారు, శాపం పాపం తో కుష్టు వ్యాధి సోకదామని తెలిపారు. బహుళ ఔషధ చికిత్సతో 6 నుండి 12 నెలల్లో వ్యాధి నయమవుతుందన్నారు. మండలంలో 8 మంది ఈ వ్యాధి కలిగి ఉండి, చికిత్స పొందుతున్నారని తెలిపారు. అనంతరం కుష్టు వ్యాధి నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ ఎల్ రాజకుమార్, మండల జడ్పిటిసి వేల్పుల రవి గ్రామ సర్పంచ్ తిరుపతిరెడ్డి, డిపిఎమ్ఓ శివకుమార్, మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ కే గంగాధర్, సబ్ యూనిట్ అధికారి నాందేవ్,ఏఎన్ఎం లు సంధ్యారాణి,అనిత,హెల్త్ అసిస్టెంట్ మధు సూదన్, కార్యదర్శి నరేష్, ఆశా కార్యకర్త శంకరమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తపాలా శాఖ అధికారుల ఆధ్వర్యంలో అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట

రాజంపేట తపాలా కార్యాలయంలో వివిధ రకాల సేవలు, పథకాల గురించి మంగళవారం అవగాహన కల్పించారు.సుకన్య పథకాలు, రికరింగ్ డిపాజిట్,ఆర్ పి ఎల్ ఐ,పి ఎల్ ఐ,సేవింగ్స్ అకౌంట్, ఇన్సూరెన్స్ 400 రూ.ల 10 లక్షల ప్రమాద భీమా తపాల సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎ ఎస్ పి భూమన్న,ఎం ఓ లు వెంకట్ రామ్ రెడ్డి,మహబూబ్ రెడ్డి, ఎస్ పి ఎం భిక్షపతి,అన్ని గ్రామాల బి పి ఎమ్ లు,ఏ బి పి ఎం లు పాల్గొన్నారు.

మాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన

బాన్సువాడ బారాస నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని గాంధీ చౌక్ ప్రాంతంలో గల గాంధీ విగ్రహానికి బాన్సువాడ ముఖ్య నాయకులు పూలమాలవేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన శాంతియుత మార్గంలో దేశానికి చేసిన సేవలు గురించి కొనియాడారు. ఆయన కు అనుకూలంగా నినాదించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి మాజీ ఎంపీపీ ఏ జాజ్, బాన్సువాడ ఏఎంసి వైస్ చైర్మన్ బుల్లెట్ రాజు, స్థానిక కౌన్సిలర్లు బాడీ శ్రీనివాస్ హకీం డోన్ కంటి వెంకట్ రఫీ తో పాటు తదితర బరస నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఉరుసు పండుగకు ఆర్థిక సహాయం చేసిన ఎంపి. బిబి పాటిల్

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

సదాశివనగర్ మండలం దగ్గి అటవీ ప్రాంతంలోని పత్యం మాధ లు దర్గా వద్ద ఉరుసు నిర్వహించడానికి ఆర్థిక సహాయం చేయాలని ఎంపీ బిబి పాటిల్ ను కోరగా వెంటనే స్పందించి ఆయన సదాశివనగర్ మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు ద్వారా ఆర్థిక సహాయం అందజేసారు. ఉరుసు ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు వస్తారని వారికి భోజన సదుపాయం చేయవలసి ఉంటుందని, అందుకు తమకు ఆర్థికంగా ఆదుకోవాలని నిర్వకుడు జలీల్ ఫోన్ ద్వారా బీబీ పాటిల్ కు కోరారు. వెంటనే స్పందించిన ఎంపీ మైనారిటీ ల విన్నపం మేరకు తన కార్యాలయంలో ఉన్న మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు ద్వారా ఆర్థిక సహాయం పంపిస్తున్నానని వారికి తెలిపారు. ఎంపీ ఆదేశాల మేరకు మాజీ జెడ్పిటిసి, గ్రామ టిఆర్ఎస్ నాయకులు ఆనంద్, గ్రామ రైతుబంధు అధ్యక్షుడు నర్సారెడ్డి, వెంటబెట్టుకొని మైనారిటీ నాయకుడు జలీల్ కు ఎంపీ పంపిన ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో జంగం లింగం, బండ భాస్కర్, మైనారిటీ నాయకులు తో పాటు పలువురు పాల్గొన్నారు.

కోటగిరిలో ఉన్న సరస్వతి డిగ్రీ కళాశాల యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలి

రోడ్డు పక్కనే ఈ కళాశాల కనీసం సూచిక బోర్డులు ఏర్పాటు చేయకుండా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం.....

ఈ కళాశాలల్లో అయితే ఫైర్ సెఫ్టీ,ప్లే గ్రౌండ్,సైన్స్ ల్యాబ్స్,కంప్యూటర్లు అసలే లేవు.....

మాముల మత్తులో తెలంగాణ యూనివర్సిటీ అధికారులు.....

టి ఎన్ వి ఎస్ జిల్లా అధ్యక్షులు మవురం శ్రీకాంత్ డిమాండ్.....

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం కేంద్రంలో ఉన్న జ్ఞానసరస్వతి డిగ్రీ కళాశాల యాజమాన్యం ఇష్టానూ సారంగా వ్యవహరిస్తునరాని తెలంగాణ నవనిర్మాణ విద్యార్థి సేన(టి ఎన్ వి ఎస్) కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మవురం శ్రీకాంత్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటగిరి మండలం కేంద్రంలో ఉన్న జ్ఞానసరస్వతి కళాశాలలో డిగ్రీ పూర్తి అయిన ఉత్తిర్ణత సాధించిన విద్యార్థులకు తమ తమ టీ.సీ.లు మేమేల కోసం వస్తే ఈ కళాశాలలో చెలించవాల్సిన ఫీజులను పూర్తి స్థాయిలో చెలించినప్పటికి ఆయా సర్టిపికెట్స్ ఇవ్వాలంటే 3 వేల నుంచి 5 వేల రూపాయల వరకు చెలించవాల్సిందేనని ఈ కళాశాల యాజమాన్యం డిమాండ్ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ విషయంపై జిల్లా తెలంగాణ యూనివర్సిటీ అధికారూలు విద్యార్థులకు టీ.సీ.లు కానీ మేమేల విషయంలో అందించేందుకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని ఆదేశాలు జరిచేసినప్పటికీ ఈ కళాశాల యాజమాన్యం మాత్రం అమలుకు నోచుకోవడం లేదని ఆయన తెలిపారు. ఈ కళాశాలల్లో అయితే అర్హులైన లేక్చరర్లతో విద్యాబోధన చేపడుతలేరని,ఫైర్ సెఫ్టీ,ప్లే గ్రౌండ్,కంప్యూటర్లు,సైన్స్ ల్యాబ్స్ ,సరైన సదుపాయాలు లేవని ఆయన అన్నారు.రోడ్డు పక్కన ఉన్న ఈ కళాశాలకు కనీసం సూచిక బోర్డులు ఏర్పాటు చేయకుండా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల దెగ్గర నుంచి ఇష్టం వచ్చినట్లు విచ్చాలవిడిగా అధికాపిజులు వాసులు చెంస్తూన్నారని , ఈ కళాశాలలో అర్హులైన లెక్చరర్లు లేక విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఈ జ్ఞానసరస్వతి డిగ్రీ కళాశాల యాజమాన్యంపై తెలంగాణ యూనివర్సిటీ అధికారులు జిల్లా ఉన్నత ఉన్నత అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు న్యాయం చేసి ఈ కళాశాల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని ఆయన జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు.

టి. ఎస్ .ఆర్ .జె. సి సెట్ కి దరఖాస్తుల ఆహ్వానం.

టైమ్స్ అఫ్ వార్త. మెండోరా

తెలంగాణ గురుకుల విద్యాసంస్థల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 35 గురుకుల కళాశాలకు 2024-25, వ సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో పోచంపాడు బాలుర మద్దనూరు బాలుర సర్వే బాలుర మరియు పోచంపాడు బాలికల ఎడపల్లి బోధన్ బాలికల మరియు వరంగల్ జిల్లాలోని హసన్పర్తి బాలికల కళాశాలలో ఎంపీసీ. బైపిసి ఎం ఈ సి ఇంగ్లీష్ మీడియం కోర్సులకు ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు రాయబోవు విద్యార్థులు నిజాంబాద్ మరియు కామారెడ్డి జిల్లాల బాలుర బాలికల నుండి దరఖాస్తులు కోరబడుతున్నాయి తేదీ 31-1-2024 నుండి తేదీ 16-3-2024 వరకు దరఖాస్తు చేయాలి. దరఖాస్తు రుసుము 200.00 రూపాయలు మరియు ప్రవేశ పరీక్ష తేదీ 21-4-2024న నిర్వహించబడును పూర్తి వివరములు జిల్లా కోఆర్డినేటర్ తార సింగ్ పోచంపాడు గారిని సంప్రదించగలరు

అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి, ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఐసిడిఎస్ చెన్నూరు ప్రాజెక్టు సిడిపిఓ కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి అధికారం లో ఉన్న పది సంవత్సరాలలో కార్మికుల రక్షణ కొరకు ఉన్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్స్ ను తీసుకువచ్చిందని, దీన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు, పర్మినెంట్, కనీస వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం గ్రాడ్యుటి చెల్లింపు తదితర ఏ ఒక్క సమస్యలు కేంద్ర ప్రభుత్వం పరిష్కరించలేదని అన్నారు. ఈ విధానాలను నిరసిస్తూ ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త సమ్మేలో జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. చెన్నూరు ప్రాజెక్టులో ఉన్నటువంటి అంగన్వాడి ఉద్యోగులు బిఆర్ఎస్ కెవి సంఘం నుండి సిఐటియు సంఘంలో చేరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కావేరి రవి, బోడేంకి చందు, నగేష్, సమ్మక్క, రమాదేవి, ఉమారాణి, నాగజ్యోతి, అంగన్వాడీ ఉద్యోగులు నాయకులు విజయలక్ష్మి , రజియా, సుమతి, సరిత, మమత తదితరులు పాల్గొన్నారు.

హరితహారం మొక్కలు అభాసు పాలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం మహోత్సవంలో భాగంగా ప్రతి గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేసి గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా బోర్లాం గ్రామ శివారులోని మైనార్టీ గురుకుల పాఠశాల వెనకాల గుట్టపై హరితహారం మొక్కలు గుట్ట లుగా పార వేసి ఉండటం అధికారుల నిర్లక్ష్యం గుర్తొచ్చినట్టు కనిపిస్తుంది. సంబంధిత అధికారులు స్పందించి హరితహారం లక్ష్యం నెరవేర్చే పకడ్బందీ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తాన్ని హైదరాబాద్ కి వెళ్లి అందజేత

-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన మహిళకు హైదరాబాద్ లోని కిమ్స్ వైద్యశాలలో గర్భసంచి ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తం రక్త నిధి కేంద్రాలలో దొరకక పోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు కి తెలియ జేసారు.కామారెడ్డి జిల్లా సింగరాయపల్లి గ్రామానికి చెందిన బాలకిషన్ హైదరాబాద్ కి వెళ్లి సకాలంలో రక్తాన్ని అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ గతంలో చాలాసార్లు అత్య వసర పరిస్థితిలో ఉ న్నవారికి,గర్భిణీ స్త్రీల కోసం, తలసేమియా చిన్నారుల కోసం రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా బాలకిషన్ నిలవడం జరిగిందని, రక్త దాతకు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,జిల్లా కలెక్టర్,రెడ్ క్రాస్ అధ్య క్షులు జితేష్‌వి పాటిల్,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్న తరఫున అభినందనలు తెలియజేశారు.

బిజెపి అధ్యక్షుడు దినేష్ కులచారి ఆధ్వర్యంలో గావ్ చలో అభియాన్ వర్క్ షాప్

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాబోవు పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గావ్ చలో అభియాన్ (పల్లెకు పోదాం అభియాన్) జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి అధ్యక్షతన జిల్లా స్థాయి వర్క్ షాప్ నిర్వహించారు. గావ్ చలో అభియాన్ లో భాగంగా వచ్చే నెల 5వ తేదీ నుంచి 8 తేదీ వరకు 24 గంటలు పాటు ప్రతీ గ్రామంలో నాయకులు కార్యకర్తలు పర్యటించనున్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ 51% పెంచడమే లక్ష్యంగా ఈ గావ్ అభియాన్ ముఖ్య ధ్యేయం అని గావ్ చలో అభియాన్ స్టేట్ చీఫ్ కోఆర్డినేటర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీ నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోతాంకర్ లక్ష్మీనారాయణ, గావ్ చలో అభియాన్ జిల్లా కన్వీనర్ స్వామి యాదవ్, జిల్లా సహ కన్వీనర్లు సందీప్ కుమార్, యమాద్రి భాస్కర్, మండల అధ్యక్షులు, ఈ కార్యక్రమానికి సంబంధించి మండల కన్వీనర్లు, సహ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుల గణన చేపట్టడం పట్ల దళిత సంఘం నాయకుల హర్షం

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ కులగల చేపడుతుందని నిర్ణయం చేయడం పట్ల దళిత సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2011లో కుల గణన జరిగినది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినప్పటి నుండి ఇప్పటివరకు దాదాపు పదమూడు సంవత్సరాలు అయింది. ఈ ప్రభుత్వం కులగణన చేయుటకు నిర్ణయం తీసుకుంది. ఎస్సీ లో సుమారు 59 ఉపకులలు ఉన్నాయి. కేవలం 15శాతం మాత్రమే రిజర్వేషన్ సౌకర్యం ఉంది. రాష్ట్ర జనాభాలో ఎస్సీ ఉపకులాల వారు అధికముగా ఉన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేయుటకు నిర్ణయం చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాము. కులగణన సరిగ్గా చేపట్టి జనాభా దామాషా ప్రకారం మాకు రిజర్వేషన్ శాతం పెంచాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో బంగారు మైసయ్య మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు, మల్లురి సాయిలు జిల్లా కార్యదర్శి, గౌడి నర్సింలు జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉధ్యక్షులు దోనకంటి పాండురంగం, సభ్యులు ప్రకాష్, తదితరులు, పాల్గొన్నారు.

దుర్గి గ్రామంలో కుష్టు వ్యాధి నిర్మూలన అవగాహన సదస్సు

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం దుర్గి గ్రామంలో మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టి వ్యాధి నిర్మూలన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భవ్య మాట్లాడుతూ కుష్టురహిత భారతదేశం నిర్మాణానికి కృషి చేస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్యామల, ఎంపిటిసి నారాయణ, ఉపాధ్యాయులు, నాయకులు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, విద్యార్థిని, విద్యార్థులు, గ్రామ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 31-01-2024

కుష్టు వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కుష్టు వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించుటలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. లక్ష్మణ్ సింగ్ అన్నారు. కుష్టు వ్యాధి వంశ పారంపర్యం కాదని, శాపం పాపం అంతకన్నా కాదని, బహుళ ఔషధ చికిత్సతో నయం చేయవచ్చని అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రతి ఏటా జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు పక్షం రోజుల పాటు కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. మంగళవారం గాంధారి మండలం వండ్రికల్ గ్రామంతో పాటు పలు గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, పాఠశాలలో కుష్టు వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైకో బ్యాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియా ద్వారా కుష్టు వ్యాధి చర్మానికి లేదా నరాలకు వస్తుందని, ఇది చాలా నెమ్మదిగా పెరిగి 3 నుండి 5 సంవత్సరాల తరువాత బహిర్గతమవుతుందని అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా ఎవరికైనా ఈ వ్యాధి రావచ్చని, సరైన చికిత్స ద్వారా ఆరు మాసాల నుండి ఏడాదిలోగా పూర్తిగా నయమవుతుందని, సామాజిక జీవిత గడపవచ్చన్నారు. చర్మంపై తెల్లని, ఎర్రని, రాగి వర్ణం మచ్చలు కలగడం కుష్టు వ్యాధి లక్షణాలని, కళ్ళు లేక చేతులలో తిమ్మిర్లు రావడం, బలహీనత గా ఉండడం, స్పర్శ లేకపోవుట కనిపిస్తాయని, భయం వీడి వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా చికిత్స పొందాలని సూచించారు. జిల్లాలో నేటి వరకు 42 మంది కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ప్రతి వారం వారి కొరకు వైద్య శిబిరం నిర్వహించి మందులు అందజేస్తున్నామని, ఇది నిరంతరం జరిగే కార్యక్రమమని అన్నారు. ఏడాదిలో రెండు పర్యాయాలు ఏం.సి.ఆర్. చెప్పులు, సెల్ఫ్ కేర్ కిట్స్ ఇస్తున్నామని లక్ష్మణ్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ ఓ చంద్రశేఖర్, లెప్రసీ అధికారి శిరీష, డిపిఎమ్ఓ రాధాకిషన్, తదితరులు పాల్గొన్నారు.

3న నిర్వహించే మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఫిబ్రవరి 3న నిర్వహించే మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో మెగా జాబ్ మేళా కు సంబంధించి పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్దార్ పటేల్ స్టేడియంలో చేపట్టబోయే మెగా జాబ్ మేళా ఉదయం 10 గంటల నుండి ప్రారంభం అవనున్నట్లు తెలిపారు. 65 కి పైగా కంపెనీలు ఈ మెగా జాబ్ మేళా లో భాగస్వామ్యం అవనున్నట్లు, 5 వేలకు పైగా ఉద్యోగాలకు నియామకం చేసుకోనున్నట్లు, నిరుద్యోగ యువతకు ఇది ఒక సువర్ణావకాశమని కలెక్టర్ అన్నారు. 18 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగి, 10వ తరగతి, ఇంటర్, బిఎ, బిఎస్సి, బికాం డిగ్రీ, పీజీ అన్ని విభాగాల, డిప్లొమా అన్ని విభాగాల, బీఫార్మా అన్ని విభాగాల, ఎంఫార్మా, హోటల్ మేనేజ్మెంట్ అన్ని విభాగాల, డ్రైవర్స్, బి.ఇ., బి.టెక్., ఎం.టెక్. అన్ని విభాగాల, ఎంబీఏ, ఎంసీఏ, ఎంసీఎస్ అన్ని విభాగాల ఉత్తీర్ణత కలిగిన వారు ఈ మెగా జాబ్ మేళా లో పాల్గొనాలని ఆయన అన్నారు. అభ్యర్థులు 6 వెబ్సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, హెల్ప్ లైన్ నెంబర్లు 8886711991, 9642333668 సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, అదనపు పౌరసంబంధాల అధికారి వి. శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి 44 సర్వీస్ రోడ్ పొడిగించాలని ఎంపి కి వినతి పత్రం

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

సదాశివ నగర్ గాంధారి చౌరస్తాలో జాతీయ రహదారి బ్రిడ్జి నిర్మాణం జరుగుతున్నందున మరో 3 వందల మీటర్లు సర్వీస్ రోడ్డు పొడుగిస్తే తుక్కోజివాడి, భూంపల్లి గ్రామాలతో పాటు వ్యవసాయదారులకు కూడా సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ రోడ్డు వెంట రెండు గ్రామాల ప్రజలే కాకుండా పద్మాజివాడి రైతులు తమ వ్యవసాయ భూములకు పశువులతో వెళ్లాలంటే సర్వీస్ రోడ్ లేకపోవడం వల్ల మూడు కిలోమీటర్ల దూరం కల్వరాల్ వరకు వెళ్లవలసిన ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. అంతే కాకుండా అక్కడ కూడా రోడ్డు దాటుతుండగా రోడ్డు ప్రమాదాలు సంభవించి పశువులు, మనుషులు చనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు పనులు జరుగుతున్నాయి. కాబట్టి మీరు శ్రద్ధ తీసుకొని వెంటనే సర్వీస్ రోడ్ పొడిగించే చర్యలు తీసు కోవాలని ఎంపీ బీబీ పాటిల్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో సదాశివ నగర్ మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు, పద్మాజివాడి గ్రామ రైతు బంధు అధ్యక్షుడు కుంట నర్సారెడ్డి, రామారెడ్డి ఎంపీపీ నారెడ్డి దశరథ్ రెడ్డి, గాంధారి మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రావు, టిఆర్ఎస్ గిరిజన నాయకుడు లింబాద్రి నాయక్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు గాంధీజీ ఆశయాలను కొనసాగించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

దేశంలో గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం రావాలంటే ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోత్కు సుదర్శన్ తెలిపారు. పట్టణంలోని పాత బస్టాండ్ అంగడి బజార్ లోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద మంగళవారం గాంధీజీ 76వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సుదర్శన్ మాట్లాడుతూ, ఆంగ్లేయుల పాలన నుండి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన నాయకుల్లో గాంధీజీ అగ్రగణ్యుడని, దేశం కోసం ఏన లేని పోరాటం చేశారని తెలిపారు. శాంతి, అహింసలే ఆయన నమ్మే ఆయుధాలని, అహింసో పరమో ధర్మః అని ప్రతి ప్రాణి పట్ల ప్రేమానురాలు పెంపొందించుకోవాలని సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నేరువట్ల శ్రీనివాస్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి జమీల్, నాయకులు బుర్ర ఆంజనేయులు గౌడ్, కనకం రాజు, అల్లం శంకర్, కడలి శ్రీనివాస్, జమల్పూరి నర్సోజి, రెడ్డి ఐలయ్య, రావుల శ్రీనివాస్, రంజిత్ గౌడ్, రాచర్ల గణేష్, మహిళా నాయకురాలు లక్ష్మి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు సేవలు అందించాలి

జిల్లా అధికారులతో కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

స్వాతంత్ర్య సమర యోధుల పోరా టాలను, ప్రాణ త్యాగాలను స్మరించు కుని,వారి ఆశ యాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు సేవలు అందించాలని జిల్లా అధికారులతో కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పోలీస్ కమీషనర్ సునీల్ దత్, జిల్లా అధికారులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అంతకుముందు కలెక్టర్, పోలీస్ కమీషనర్ లు మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యంలో మహాత్మా గాంధీ ప్రత్యేక పాత్ర పోషించారని, గాంధీజీ స్వేచ్ఛ కోసం సత్యం, అహింస మార్గాన్ని ఎంచుకొని పలు ఉద్యమాలు చేశారన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల పోరాటాలు, ప్రాణ త్యాగాలు వెలకట్టలేని వని, వారి ఆశయాలను, విలువలను స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఆదర్శవంతంగా ముందుకు నడవాలని అధికారులతో అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్న మనం స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకొని విధుల పట్ల నిజాయితీ, నిబద్ధతతో, అంకితభావం కలిగి ఉండి, సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, తద్వారా మన ప్రాంతానికి, ప్రభుత్వానికి, మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా అధికారులు, సిబ్బంది,పాల్గొన్నారు.

వివాహ విందు వేడుకకు హాజరైన మాజీ ఎంపీ సురేష్ షెట్కార్

టీపీసిటీ సభ్యులు కాసుల బాలరాజు

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని భారత్ గార్డెన్స్ లో నిర్వహించిన స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త షహబ్ కుమారుని వివాహ విందు వేడుకకు జహీరాబాద్ పార్లమెంట్ మాజీ సభ్యులు సురేష్ షెట్కార్ తో పాటు టిపిసిసి సభ్యులు కాసుల బాలరాజ్ హాజరై నూతన వరుడిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట మాజీ జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు అలీ బిన్ అబ్దుల్లా, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ కలేక్, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్, బాన్సువాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, అధికార ప్రతినిధి గుడాల నగేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ అజీమ్, సొసైటీ డైరెక్టర్ రేంజర్ల సాయిలు, సతీష్ గౌడ్, కొట్టంల గంగాధర్, నాయకులు రమేష్ డాక్టర్ వజిత్, తోపాటు తదితరులు, ఉన్నారు.

నాలుగో తరగతి ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కామారెడ్డి జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం బాన్సువాడ డివిజనల్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాలు ముఖ్య నాయకులు హాజరై మార్గదర్శకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బి .సాయిలు, జిల్లా సంఘం అధ్యక్షులు ఎన్. బాగయ్య ,కోశాధికారి బి .శంకర్, జైంట్ సెక్రెటరీ స్వరూప, తో పాటు కాశయ్య, ఇబ్రహీం, గంగామణి, రమేష్, చాంగున ,కాశవ , తదితరులు పాల్గొనడం జరిగింది.

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన గాంధీ పథం కన్వీనర్ పాసంగుల కోటేశ్వరావు, చింతకాని కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకాని మండల హెడ్ క్వార్టర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ మజీద్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా చింతకాని మండల కేంద్రం నందు గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాసంగుల కోటేశ్వరావు మాట్లాడుతూ సత్యం,అహింస అనే ఆదర్శాలను ఆయుధాలుగా చేసుకున్న మహనీయుని జీవితం సందేశం మనందరికి దిక్సూచి అన్నారు. అదే విధంగా అహింసవాదంతో వలసదాడుల చేరనుండి అఖండ భారతవానికి స్వేచ్ఛ స్వాతంత్ర్యన్ని అందించి పోరాట మార్గాన్ని చూపిన శాంతి దూత జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలోకిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ హెడ్ క్వార్టర్ అధ్యక్షులు అబ్దుల్ మజీద్, జిల్లా మైనార్టీ సెక్రటరీ ఎస్కే కాసిం,యండపెల్లి శ్రీనివాసరావు, కోటేశ్వరావు, యండ పెల్లి గోపి, కొమ్మన రామారావు,తదితరులు పాల్గొన్నారు.

మహమ్మద్ అలీ షబ్బీర్ ఆధ్వర్యంలో చేరిన క్రేడా నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

హైదరాబాద్ లోని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కామారెడ్డి క్రెడా అధ్యక్షుడు పిట్ల రాములు, ఉపాధ్యక్షులు చౌకి కోటేశ్వర్, దేవసేన పటేల్, కోశాధికారి భీమ్రాజ్, అల్లూరి మైపాల్, చెవిటి రవి, జానయ్య, దాసు, చిన్న, రావట్ల రాజేష్, మల్లు రెడ్డి, సదర్ నాయక్, సదాశివరావు క్రేడా సభ్యులు కాంగ్రెస్ పార్టీ లో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్ రావు, రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్ర కరణ్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పంతులు శ్రీనివాస్, చంద్ర శేఖర్ రెడ్డి, కౌన్సిలర్ వంశీ, సుధాకర్ రెడ్డి, గంప కృష్ణ తదితరులు హాజరయ్యారు.

కాల్వ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన డిప్యూటీ ఈ ఈ

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం బీర్పూర్ మండల శివారులో సాగుకు అవసరమైన 26/4 కాలువ నిర్మాణ స్థలాన్ని నీటిపారుదల శాఖ డిప్యూటీ ఈ ఈ జగదీశ్వర్ పరిశీలించారు. కాలువ నిర్మాణం ఏ విధంగా చేపడితే బాగుంటుందని రైతులను, నాయకులను, అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే ప్రతిపాదన ను ప్రభుత్వానికి పంపి అనుమతి వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు, ఉన్నారు.

గాంధీజీ చూపిన బాటలో పయనించాలి

మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

సత్యం, అహింసా మార్గాలను గాంధీజీ సూచిస్తూ, వాటి బాటలోనే పయనించి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చారని, గాంధీజీ చూపిన మార్గాలలో ప్రతి ఒక్కరూ పయనించాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు సూచించారు. మంగళవారం మహాత్మా గాంధీ 76వ వర్ధంతిని కార్యక్రమాన్ని పట్టణ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వతంత్రాలు అందించిన గొప్ప వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ లు ఏ రాణి, వి ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్ లు ఎండి జాఫర్ అహ్మద్, వార్డు అధికారులు బిక్షపతి, రాజన్న, ఇంచార్జ్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏనుగు రఘురాం, డేటా ప్రాసెసింగ్ అధికారి బొల్లు శ్యాంబాబు, సిస్టం మేనేజర్ ఏ శిరీష్, పబ్లిక్ హెల్త్ వర్కర్లు అరుణ, సిబ్బంది భాను, అవునూరి శంకర్, చిప్పకుర్తి గట్టయ్య మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 31-01-2024

ఈ తరం జర్నలిస్టులకు నరేంద్ర ఆదర్శవంతుడు

నరేంద్ర వర్ధంతి సభలో నగర మేయర్ దండు నీతూ కిరణ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జర్నలిజంలో మల్లెపూల నరేంద్ర నిబద్ధతతో పనిచేశారని, ఈ తరం జర్నలిస్టులకు ఆయన ఆదర్శవంతుడని నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టు నరేంద్ర 33వ వర్ధంతి కార్యక్రమానికి మేయర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు, జర్నలిస్టు నాయకులతో కలిసి నరేంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ నరేంద్ర భౌతికంగా మన మధ్య లేక పోయిన ఆయన ఆశయాలను బతికించాలని గత 33 సంవత్సరాలుగా జర్నలిస్టు సోదరులు పడుతున్న తపన అభినందించాలన్నారు. ఎందుకంటే నరేంద్ర జర్నలిజంలో ఒక నిబద్ధతతో కూడిన పని చేశారు. వార్తలు రాసి ప్రజలకు మంచి చేయాలనే తపనతో పనిచేశారు. విధినిర్వహణలో ఆయన పడిన తపన ఈ తరం జర్నలిస్టులకు ఆదర్శంగా ఉందన్నారు. ఆయన చేసిన పనులను ప్రజలు గర్వించారని అన్నారు. నరేంద్ర భౌతికంగా లేకపోయిన ఆయనను అందరి దృష్టిలో ఉంచుకుందామని ఎటువంటి అటంకాలు లేకుండా 33 సంవత్సరాలుగా ఎలాంటి అటంకాలు లేకుండా పోటీలు నిర్వహించటం ఆదర్శంగా తీసుకోవాల్సిన విషయమన్నారు. స్మారక పోటీలు చాలమంది నిర్వహిస్తారు కానీ, ఇన్ని సంవత్సరాలుగా నిర్వహించటం సాధ్యం అయ్యే పనికాదన్నారు. పోలీస్, నక్సలైట్ల కాల్పుల్లో నరేంద్ర మరణించిన ఆయన కుటుంబ సభ్యులు కూడా ఇదే వృత్తిలో కొనసాగుతుండటం అభినందించాల్సిన విషయమన్నారు. కొంతమంది జర్నలిస్టులు ధైర్యంగా వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధులుగా పనిచేసే జర్నలిస్టులు మంచి మంచి వార్తలు రాయాలన్నారు. నరేంద్ర మెమోరియల్ స్పోర్ట్స్ కమిటి చైర్మన్ డి. సాయిలు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా, జర్నలిస్టుల సహకారంతో 33 సంవత్సరాలుగా క్రీడాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే సంవత్సరం జిల్లా వ్యాప్తంగా ఆయనకు ఇష్టమైన ఖోఖో ఆటను మారుమూల గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో చదివే బాల బాలికలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. నగరంలోని ఖలీల్‌వాడిలో ఓ మార్గనికి నరేంద్ర మార్గ్‌గా నామకరణం చేసి కౌన్సిల్‌లో తీర్మాణం పాస్ చేశారని, దీనిని వాడుకలోకి తీసుకురావాలని సీనియర్ జర్నలిస్టు ప్రమోద్ గౌడ్ మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం క్రికెట్, షటిల్, క్యారం పోటీలలో విన్నర్, రన్నర్లకు మేయర్ బహు మతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర స్పోర్ట్స్ కమిటి ఫౌండర్ మెంబర్ సాంబయ్య,కో కన్వీనర్ మల్లెపూల నర్సయ, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అంతడుపుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి బైర శేఖర్, యూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవ్, ప్రధాన కార్యదర్శి అరవింద్ బాలాజీ,తెంజూ జిల్లా అధ్యక్షుడు పంచరెడ్డి శ్రీకాంత్, సీనియర్ జర్నలిస్టులు మల్లెపూల లింబాద్రి, గోవింద్ రాజు, ప్రొగేసియూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరికృష్ణ, ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కుంచం వెంకటేష్, టీయూడబ్ల్యూజే 143 నగర అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి (పీటీ) ప్రింట్, ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్లు, కెమోరమెన్లు పాల్గొన్నారు.

సిఐ మహేందర్ రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ సిఐ గా మహేందర్ రెడ్డి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి గజ్వేల్ రూరల్ సిఐ గా బదిలీపై వెళ్తున్న సందర్భంగా సిఐ మహేందర్ రెడ్డిని మంగళవారం యూత్ కాంగ్రెస్ బాన్సువాడ నియోజకవర్గం అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు కాలేక్, మండల అధ్యక్షుడు మంత్రి గణేష్, తదితరులు, పాల్గొన్నారు.

కులగణన చేయడం హర్షదాయకం

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

2011లో కుల గణన జరిగినది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినప్పటి నుండి ఇప్పటివరకు దాదాపు పదమూడు సంవత్సరాలు అయింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేయుట నిర్ణయం తీసుకోవడం హర్షణీయం అని అన్నారు. ఎస్సిలో సుమారు 59 ఉప కులాలు ఉన్నాయని అన్నారు. కేవలం 15 శాతం మాత్రమే రిజర్వేషన్ సౌకర్యం కలదు. రాష్ట్ర జనాభాలో ఎస్సి ఉప కులాల వారు అధికముగా ఉన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేయుటకు నిర్ణయం చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాము. కులగణన సరిగ్గా చేపట్టి జనాభా దామాషా ప్రకారం మాకు రిజర్వేషన్ శాతం పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు మైసయ్య మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు, మల్లురి సాయిలు జిల్లా కార్యదర్శి, గౌడి నర్సింలు జిల్లా గౌరవ అధ్యక్షులు, ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దోనకంటి పాండురంగం, సభ్యులు ప్రకాష్ పాల్గొన్నారు.

డెమోన్ స్ట్రేషన్ సెంటర్ల కోసం ఈవీఎంల కేటాయింపు

పర్యవేక్షించిన కలెక్టర్, అదనపు కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

త్వరలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం)ల పనితీరుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వీలుగా ఆయా అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో ఏర్పాటు చేయనున్న డెమోన్ స్ట్రేషన్ సెంటర్ల ప్రయోగాత్మక పరిశీలనకు వీలుగా మంగళవారం ఈవీఎంలను కేటాయించారు.జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ నుంచి జిల్లా పరిధిలోని ఆయా నియోజకవర్గాలకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు,వి.వి.ప్యాట్ లను తరలించారు. జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డిల పర్యవేక్షణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ ఈ ప్రక్రియ నిర్వహించారు. పోలీసు బందోబస్తు నడుమ సంబంధిత సెగ్మెంట్ల అధికారులు కట్టుదిట్టమైన భద్రత మధ్య ఈవీఎంలను తమ వెంట తీసుకెళ్లారు.ఈవీఎం గోడౌన్ లోనే వాటి పని తీరును క్షుణ్ణంగా పరిశీలన జరిపిన మీదట అధికారులకు అందజేశారు. ప్రజలు

డెమోన్ స్ట్రేషన్ సెంటర్లను సందర్శించి ఓటింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవడంతో పాటు ఈవీఎం, వివి ప్యాట్ ల పనితీరుపై ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకునేందుకు వీలుగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను కేటాయించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఎన్నికల సంఘం ద్వారా ఆదేశాలు వెలువడిన వెంటనే ఈ కేంద్రాలను ప్రజల సందర్శనకై అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఈ ప్రక్రియలో ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, అగ్నిమాపక శాఖ అధికారి పి. నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి లో ఘనంగా 74వ మహాత్మా గాంధీ వర్ధంతి. నీ జరుపుకున్న ఆర్యవైశ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 30

తుంగతుర్తి మండల పరిధిలోని గాంధీ విగ్రహం వద్ద మాత్మ గాంధీ వర్ధంతి పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహంతో పాటు మండల పరిధిలోని బండ రామారం గ్రామంలో గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తుంగతుర్తి సామాజిక కేంద్రం ఆధ్వర్యంలో లెప్రసీ దినోత్సవం పురస్కరించుకొని మైనార్టీ పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించే, బహుమతి ప్రధాన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ మాట్లాడుతూ సత్యాగ్రహం ,అహింస మార్గాలతో స్వాతంత్ర ఉద్యమాన్ని నడిపించి దేశానికి స్వాతంత్రం తెప్పించిన ఘనత మహాత్ముడికి దక్కిందని అన్నారు. ఆయన ఆశయాలు సాధించడానికి యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జయంతి నిర్వహించిన విధానంగానే ,వర్ధంతిని కూడా అధికారికంగా ప్రభుత్వాధికారులు నిర్వహించాలని పలువురు ఆర్యవైశ్య నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం రాజకీయ చైర్మన్ తాటికొండ సీతయ్య మండల అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ ఈగ లక్ష్మయ్య ఈగ నాగన్న పోలవరపు సంతోష్ తల్లాడ కేదారి కొమటాల సత్యనారాయణ సామ వెంకన్న బండారు వినయ్ వీరన్న తల్లాడ నారాయణ ఓరుగంటి సుభాష్ తదితరులు పాల్గొన్నారు

సాలురా మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



సాలూర మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని సాలూర గ్రామ పెరిక సంఘ అధ్యక్షులు ఇత్తేపు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎంపీపీ బుద్ధె సావిత్రి రాజేశ్వర్, సర్పంచ్ బుయ్యన్ చంద్రకళ, వెంకట్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు రక్షణకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం కేహెచ్ఎన్ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణిలో సర్ఫేస్ నుండి మొదలుకొని భూగర్భంలో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ రక్షణకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ఈ విషయాన్ని మర్చిపోవద్దని బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం కేహెచ్ఎన్ గుప్తా తెలిపారు. మంగళవారం ఏరియాలోని కేకే 5 గనిపై నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. ప్రమాదాలు లేని సింగరేణే లక్ష్యంగా ప్రతి ఒక్కరు విధిగా రక్షణ సూత్రాలు పాటిస్తూ, పని చేయాలని సూచించారు. విధులు నిర్వహించేటప్పుడు తొందరపాటు చర్యలు ప్రమాదాలకు తావిస్తాయని, ఆలోచనతో పని చేయడంతో ప్రమాదాలు జరగమని తెలిపారు. విధులు నిర్వహించేటప్పుడు వేరే ఆలోచన పెట్టుకోవద్దని, ఏకాగ్రతతోనే పనిచేయడంతో మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఇటీవల కాలంలో చాలా మంది కార్మికులు తొందర తొందరగా విధులు ముగించుకొని, పైకి వెళ్లాలనే యోచనలో అనుకొని ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. సంస్థ అభివృద్ధి తోపాటు దేశ ప్రగతికి పాడుతున్న కార్మికుల రక్షణకే యాజమాన్యం మొదటి ప్రాధాన్యత ఇస్తూ పకడ్బందీ రక్షణ చర్యలు చేపడుతుందని వివరించారు. పని స్థలాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నా, రూఫ్ కండిషన్ తోపాటు సైడ్ పిల్లర్లు బాగా లేకపోయినా ముందుగా రక్షణ చర్యలు చేపట్టి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఆ తర్వాతనే విధులు

నిర్వహించాలని సూచించారు. అధికారులు, కార్మికులు అనే తేడా లేకుండా అందరూ రక్షణ సూత్రాలు పాటిస్తూ, పరస్పరం సహకరించుకోవడం వల్లనే సంస్థ ప్రగతి పథంలో పయనిస్తుందని తెలిపారు. ప్రతి ఉద్యోగి తన ఇంటికి ఆయనే పెద్ద దిక్కు అని, అతనిపై కుటుంబం ఆధారపడి ఉంటుందని, దీని దృష్టిలో పెట్టుకొని రక్షణ తోపాటు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తే ప్రమాదాలు సంభవించవని తెలిపారు. కార్మికులు ఉత్పత్తి ఉత్పాదకత పెంపుదల తోపాటు ప్రమాదరహిత సంస్థగా సింగరేణి నిలిచేలా, పని నైపుణ్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, గని మేనేజర్ భూశంకరయ్య, గని రక్షణ అధికారి రమేష్, సంక్షేమ అధికారి కార్తీక్,డిప్యూటీ మేనేజర్ జశ్వంత్, ఏఐటీయూసి నాయకులు కంది శ్రీనివాస్, గాండ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో సింగరేణిని ముందుకు తీసుకుపోవాలి

ఏరియా జిఎం ఏ మనోహర్

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణిలో పనిచేసే ఉద్యోగులందరూ అంకితభావంతో, సమిష్టితో నాణ్యమైన ఉత్పత్తి ఉత్పాదికతలు పెంచుకుంటూ సింగరేణిని ముందుకు తీసుకుపోవాలని ఏరియా జిఎం ఏ మనోహర్ తెలిపారు. ఏరియాలోని ఇల్లందు క్లబ్ లో మంగళవారం సింగరేణి కార్పొరేట్ ఆదేశానుసారం సింగరేణి సంస్థ మన గని మన బాధ్యతలను వివరించే మల్టీ డిపార్ట్మెంట్ సమావేశం నిర్వహించగా, ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో సంస్థ అభివృద్ధికి, ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడానికి తీసుకోవలసిన చర్యలు, అదేవిధంగా అధికారుల దగ్గర నుండి సంస్థకు అభివృద్ధి చేయవలసిన వివిధ

రకాల కార్యక్రమాలు తదితర అంశాలపై అన్ని విభాగాల అధికారుల నుండి అధిప్రాయాలను సేకరించనున్నామని తెలిపారు. అన్ని గనులపై ఫిబ్రవరి 5 నుండి 11 వరకు మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ అండ్ ఎం ఏజిఎం నాగరాజు, ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, సింగరేణి అధికారుల సంఘం (సిఎంఓఏఐ) ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏఐటీయూసి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, డివైసిఎంఓ డాక్టర్ ఉష, ఐఇడి డిజిఎం రాజన్న, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియాలోని అన్ని గనుల, విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 31-01-2024

గాంధీ వర్ధంతి సందర్భంగా మౌనం పాటించడం పోలీస్ సిబ్బంది

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ పోలీస్ స్టేషన్లో మంగళవారం గాంధీ వర్ధంతి సందర్భంగా ఎస్సైలు చంద్రయ్య జగన్నాథం గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పోలీస్ సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎస్సైలు జగ న్నాథం,చంద్రయ్య,పోలీస్ కానిస్టేబుల్ సతీష్,రాజేష్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంట అమరేందర్

రెడ్డి గారి తండ్రిరామచంద్ర రెడ్డి గారు కన్నుమూత నివాళులర్పించిన స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్లి

టైమ్స్ ఆఫ్ వార్త న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 30

తిరుమలగిరి మండలం మాలిపురం గ్రామం తిరుమల హిల్స్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంట అమరేందర్ రెడ్డి గారి తండ్రి రామచంద్ర రెడ్డి గారు మృతి చెందారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ గారు భౌతిక ఖాయనికి శనివారం నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజ్ నరేష్ గారు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య తుంగతుర్తి నియోజకవర్గం మైనార్టీ చైర్మన్ మహమ్మద్ హఫీజ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పేరాల వీరేష్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జమిలాల్ సీనియర్ మూల అశోక్ రెడ్డి గారు కాంగ్రెస్ నాయకులు దానయ్యగారు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కిషన్ రావు నాయకులు భువనగిరి యశ్వంత్ గారు మాజీ ఎంపిటిసి దుప్పెల్లి అబ్బాస్ కందుకూరి లక్ష్మయ్య గారు సోమ నరసయ్య గారు చింతకాయల సుధాకర్ గారు గజ్జి లింగయ్యలి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు అధైర్య పడద్దని చెప్పారు

త్వరలోనే పూర్తిస్థాయిలో సిఎంపిఎఫ్ అన్ లైన్ సేవలు

టైమ్స్ ఆఫ్ వార్త మందమర్రి:-

కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సిఎంపిఎఫ్) భవిష్యనిధి అన్ లైన్ సెకండ్ ఫేస్ జనవరి 31,2024 నుండి ప్రారంభమై, త్వరలోనే పూర్తిస్థాయిలో అన్ లైన్ అమలు చేయుటకు కృషి చేస్తామని భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్, సిఎంపిఎఫ్ ట్రస్ట్రీ బోర్డ్ సభ్యుడు కొత్త కాపు లక్ష్మారెడ్డి ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిఎంఎస్ చేసిన కృషి, నిరంతర పోరాట ఫలితంగా త్వరలోనే ఫిబ్రవరి మాసంలో సీఎం పిఎఫ్ సేవలు కార్మికులకు ఆన్లైన్లో అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. బొగ్గు గని కార్మికుల భవిష్య నిధి భద్రంగా ఉండడం కోసం బిఎంఎస్ చేసిన కృషి ఫలితంగా, అవినీతికి తావు లేకుండా, నిధుల మళ్లింపుకు అవకాశం లేకుండా, ప్రతీ కార్మికుడు,కార్మికుని కుటుంబ సభ్యులకు ఆన్ లైన్ పద్ధతిలో తెలుసుకొనుటకు అవకాశం కల్పిస్తున్న బిఎంఎస్ కృషిని కార్మికులు గమనించాలని కోరారు. భవిష్యనిధి ఇతర సంస్థలలో పెట్టుబడుల రూపంలో పెట్టాలని ఆలోచన విధానం భద్రత లేకుండా, అవినీతి కుంభకోణాలకు పాల్పడిన దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ నుండి రావలసిన సొమ్మును తిరిగి సీఎంపిఎఫ్ ట్రస్ట్రీ జమ చేయుటకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, కేంద్ర ఉపాధ్యక్షులు కారంపూడి శ్రీనివాసరాజు, డొనికెల రమేష్, చేట్టి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

బోధన్ లో కత్తి పోట్ల కలకలం...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో సోమవారం రాత్రి కత్తి పోట్ల కలకలం లేపింది. పట్టణంలోని అనీసా నగర్ ప్రాంతానికి చెందిన ఐదుగురు యువకులు సోహైల్, షోయబ్ ఇద్దరు అన్నదమ్ములు బ...తన్వీర్, ఇలియాస్, అబ్దుల్ వాసే స్నేహితులు వీరి మధ్య మాటా మాట పెరిగి వివాదంగా మారి చివరకు కత్తిపోట్లకు దారితీసింది. కత్తి పోట్లలో ముగ్గురికి గాయాలయ్యాయి. గాయాలైన వారిని చికిత్స కోసం వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం బోధన్ జిల్లా ఆసుపత్రికి తరలించగా తన్వీర్ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ కు తరలించారు. ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. కత్తి పోట్ల సమాచారం అందుకున్న పోలీసులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ఘటనపై వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ వీరయ్య తెలిపారు.

జిల్లాలో ఓటర్ జాబితాను వంద శాతం పారదర్శకంగా సిద్ధం చేయాలి

ఖమ్మం జిల్లా ఎలక్టోరల్ రోల్ పరిశీలకులు, చీఫ్ రేషనింగ్ అధికారిణి, హైదరాబాద్ బి. బాల మాయాదేవి

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

జిల్లాలో ఓటర్ జాబితాను వంద శాతం పారదర్శకంగా సిద్ధం చేయాలని ఖమ్మం జిల్లా ఎలక్టోరల్ రోల్ పరిశీలకులు, చీఫ్ రేషనింగ్ అధికారిణి, హైదరాబాద్ బి. బాల మాయాదేవి అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి, ఎస్ఎస్ఆర్-2024 కు సంబంధించి ఓటరు జాబితా రూపకల్పనపై ఆర్వోలు, ఏఆర్వోలతో జిల్లా ఎలక్టోరల్ పరిశీలకులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ, ఎస్ఎస్ఆర్-2024 ప్రక్రియలో ప్రతి అంశంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఫోటో సిమిలర్ ఎంట్రీ, డేమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీ ల విషయమై యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ, సూచించిన కాలపరిమితి తో ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల జిల్లాలో ఓటింగ్ శాతం చాలా బాగా జరిగిందని, మంచి ఓటరు జాబితా రూపొందించి ఎన్నికలు విజయంతంగా చేపట్టిన జిల్లా ఎన్నికల అధికారి, ఎన్నికల అధికారులను ఎలక్టోరల్ రోల్ పరిశీలకులు అభినందించారు. సమీక్షలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ జిల్లాలో చేపడుతున్న ఎస్ఎస్ఆర్-2024 ప్రక్రియపై పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 18-19 సంవత్సరాల వయస్సు వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఓటరుగా నమోదులు చేయించినట్లు తెలిపారు. ఓటరు జాబితాలో సుమోటోగా సవరణలు చేశామన్నారు. ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్ ఓటర్ల విషయంలో ఫారం-7 ద్వారా దరఖాస్తులు స్వీకరించామన్నారు. జాబితాపై అభ్యంతరాలు స్వీకరించామని, తనిఖీలు జరుగుచున్నవని ఆయన తెలిపారు. 31 పోలింగ్ కేంద్రాల పేరు మార్పుకు ప్రతిపాదనలు సమర్పించామన్నారు. ఇపీ రేషియో 699 గా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఎపిక్ కార్డుల పంపిణీ 10 నవంబర్, 2023 వరకు అప్డేట్ అయిన దరఖాస్తుదారులకు చేపట్టినట్లు, అసెంబ్లీ ఎన్నికల తర్వాత దరఖాస్తుదారులకు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. 100 సంవత్సరాల పైబడి వయస్సు గల ఓటర్ల విషయమై క్షేత్ర తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. స్వీప్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు, కళాశాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు. గత పబ్లికేషన్ నుండి ఈ నెల 6న డ్రాఫ్ట్ పబ్లికేషన్ వరకు 3,073 ఓటర్లు చేరగా, 3,037 మంది తొలగింపులు చేసినట్లు, డ్రాఫ్ట్ పబ్లికేషన్ ప్రకారం 12,16,832 మంది ఓటర్లు ఉన్నట్లు ఆయన అన్నారు. 26,782 మంది పిడబ్ల్యుడి, 18,588 మంది సీనియర్ సిటిజెన్ ఓటర్లు ఉన్నారన్నారు. ఈ నెల 20, 21 తేదీల్లో చేపట్టిన ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో 1196 ఫారం-6, 413 ఫారం-7, 2,374 ఫారం-8, మొత్తంగా 3,983 దరఖాస్తులు వచ్చాయన్నారు. 10 నవంబర్, 2023 నుండి 24 జనవరి, 2024 వరకు 77,582 దరఖాస్తులు రాగా, 66,258 దరఖాస్తులు పరిష్కరించగా, 11,324 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించడా నికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పూర్తి పారదర్శకంగా ఓటరు జాబితా రూపకల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్, వైరా, మధిర, సత్తుపల్లి మండల తహశీల్దార్లు, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు..

నివాళులర్పించిన జీ.వి. వెంకటేశ్వరరావు(రిటైర్డ్ మిథని ఇంజనీర్)...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ ఆఫీస్ 5వ ఫేస్ వద్ద కూకట్పల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు జీ.వి. వెంకటేశ్వరరావు(రిటైర్డ్ మిథని ఇంజనీర్). గాంధీజీ చిత్రపటమునకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతిపిత ఆశయాలు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,మహాత్ముని మార్గం యువకులకు ఆదర్శనీయమని అహింసా మార్గంలో పరదేశిలను పాలన నుంచి ముక్తి కలిగించిన మహనీయుడు అని , సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి యావత్ భారత జాతికి స్వేచ్ఛను అందించిన వ్యక్తి మన జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు . ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కోఆర్డినేటర్ కొల్లా శంకర్ , వేముల మహేష్ , డివిజన్ ప్రెసిడెంట్లు కలిగినిడి ప్రసాద్ , సాలాది శంకర్, సిరిగి నీడి హరీష్ . జనసైనికులు నవీన్ శ్రీనివాస్ గోవిందా , వెంకటస్వామి, అశోక్ , రాము , సుబ్బు , మధు సుధన్ రెడ్డి, సమ్మెట నరేంద్ర , సురేష్, శేఖర్ , రంగబాబు , సుబ్బారావు ,మహిళలు ముంతాజ్ , మహాలక్ష్మి, సత్యా, లక్ష్మి , ద్రాక్షాయిని, జనసేనసైనికులు , వీర మహిళలు పాల్గొన్నారు..

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కొరకు కృషి చేస్తాం: బండి రమేష్

ముఖ్య మంత్రి ద్రుష్టి కి తీసుకెళతా నావంతు సహాయం చేస్తా..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కొరకు కృషి చేస్తాం, హామీని నిలబెట్టుకుంటాం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, మున్నూరు కాపులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మున్నూరు కాపు కార్పొరేషన్ ను ఏర్పాటు కొరకు నా వంతు కృషి చేస్తానని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అన్నారు, మంగళవారం మధ్యాహ్నం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి మున్నూరు కాపు సంఘం, తెలంగాణ రాష్ట్రం, రాష్ట్ర కార్యదర్శి తెల్ల హరికృష్ణ, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఆకుల బాలకృష్ణ, కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షులు బాశెట్టి నర్సింగ్ రావు, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ "బి బ్లాక్" అధ్యక్షులు తూము వేణు తో కలిసి వచ్చి ఇచ్చిన ఈ వినతి పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి అందజేస్తానని సానుకూలంగా స్పందించి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, శేరే సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుష్టి వ్యాధి పట్ల భయాన్ని విడనాడాలి

సిహెచ్ఓ చరణ్

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

కుష్టి వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు భయాన్ని పూర్తిగా విడనాడాలని సిహెచ్ఓ చరణ్ అన్నారు. మంగళవారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు.వ్యాధి లక్షణాలు వ్యాధి సోకినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ నాగమ్మ, ఏఎన్ఎం జ్యోతి టీచర్స్, ఆశ వర్కర్లు, పి హెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

నివాళులు అర్పించిన ఇంచార్జి బండి రమేష్, అధికార ప్రతినిధి సత్యం, శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్ బి రోడ్ నెంబర్ వన్ లో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన కూకట్ పల్లి నియోకజవర్గ ఇంచార్జి బండి రమేష్ , టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం . బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, మహాత్మా గాంధీ కి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో , కేపీహెచ్ బి డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా యాదవ్,బాలాజీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణా రాజ్ పుత్ మహిళా నాయకురాళ్లు ,రజిత, మారుతి అంజలి, సంధ్య, జ్యోతి, వాణి, జోజమ్మ, భారతమ్మ, కర్రెమ్మ డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పారిశుద్ధ కార్మికులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన కమిటీ సభ్యులకు నియామకపత్రం కాంగ్రెస్ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన కమిటీ సభ్యులుగా నియమించబడిన కొమరనేని లక్ష్మీనారాయణ, సూర్య సత్యనారాయణ రాజు గోగినేనివంశీకృష్ణ,యార్లగడ్డ సుశీల, పోలూరు రవీంద్రనాథ్ రెడ్డి, దొడ్ల బ్రహ్మానంద గౌడ్ ,సదా శ్రీనివాస్ కి నూతన కమిటీ నియామకపత్రం అందించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో నాయకులు సత్యం గౌడ్,కావూరి ప్రసాద్,వెంకటేష్,నాగయ్య,దగ్గిపాటి,వాసు,రామకోటేశ్వర రావు,శ్రీనివాస్ రావు,రాజేందర్ ప్రసాద్,వెంకట్ రావు,కొఠారి వెంకట్,ఎస్.వి రావు తదితరులు పాల్గొన్నారు.

జీఎంపీఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలో మంగళవారం గొర్రెలు, మేకలు పెంపకందారుల సంఘము జీఎంపీఎస్ జిల్లా కమిటీ నూతన క్యాలెండర్ ను గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిగుర్ల చేరాలు, మండల అధ్యక్షులు పిడుగు దయాకరు, ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు యాదవ్, అఖిల భారత యాదవ సంగము అధ్యక్షుడు రాజారపు రాజు యాదవ్ ల ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులు మహేష్ గౌడ్, గొర్రెలు మేకల పెంపకదారుల సంఘం మండల కమిటీ సభ్యులు సంగెం శ్రీను, రావుల రవికుమార్, సామాజిక కార్యకర్త రాజ్కుమార్, గాజు రాజు, పులిగిల్లా కుమారస్వామి, సునీల్, భాస్కర్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 31-01-2024

బెదిరించి సెల్ ఫోన్‌లు లాక్కున్న యువకులను అరెస్టు చేసిన మెట్టు పోలీసులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

యువకులను బెదిరించి వారి వద్ద నుండి సెల్ ఫోన్లు లాక్కున్న నిందితులను అబ్దుల్లాపూర్మెట్ పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏ.మన్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంట్లూరు గ్రామానికి చెందిన శివకుమార్ అనే వ్యక్తి తన స్నేహితులు సాయి తేజ, సందీప్ లతో కలిసి ఈ నెల 27న మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయం లో అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కోహెడ గుట్ట పైన ఆలయం దగ్గరికి వెళ్లి అక్కడ గుట్ట పైన స్నేహితులతో కలిసి ఫోటోలు దిగుతుండగా అదే సమయంలో అక్కడకు వచ్చిన మీర్పేట్ నందనవనం కు చెందిన వృత్తిరీత్యా పాన్ షాప్ నిర్వహిస్తున్న బాణావత్ కృష్ణకుమార్ రాజు (21), వనస్థలి పురం కు చెందిన అతని స్నేహితులు ఇరుగు సందీప్ కుమార్(19) దాసరి సాయి కిరణ్(19) లు వారిని బెదిరించి వారి వద్ద ఉన్న రెండు సెల్ ఫోన్లు, చేతి వాచ్ ని బలవంతంగా లాక్కొని అక్కడి నుండి పారిపోవడం జరిగింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన మెట్టు పోలీసులు నిందితులు ముగ్గురిని మంగళవారం అదుపులోకి తీసుకొని వారి నుండి రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని రిమాండ్ నిమిత్తం హయత్ నగర్ కోర్టులో హాజరు పరచడం జరిగిందని అబ్దుల్లాపూర్ మెట్టు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. మన్మోహన్ తెలిపారు.

మహాత్మాగాంధీకీ ఘన నివాలు

టైమ్స్ఆఫ్ వార్త-బ్యూరో ప్రతినిధి:

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండల కేంద్రంలో మహాత్మా గాంధీ 76వ, వర్ధంతి వేడుకలు ప్రముఖ సామాజిక కార్యకర్త, భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సేవా సమితి అధ్యక్షులు పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం ప్రయివేట్ హాస్పిటల్ లోని రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోహన్ దాస్ కరమ్ చంద్ గాంధీ మహాత్మా గాంధీ 1869 అక్టోబర్ 2న, గుజరాత్ రాష్ట్రములోని పోర్ బందర్ లో జన్మించారు. శాంతి, అహింసలే ఆయుధాలుగా బ్రిటిషర్లతో పోరాటం చేసి విజయం సాధించిన గొప్ప స్వాతంత్ర ఉద్యమ నేత మహాత్మా గాంధీని 1948 జనవరి 30న, బిర్లా హౌజ్ వద్ద రోజు చేసే ప్రార్థనల నుంచి బయటకీ వస్తుండగా నాథూరామ్ గాడ్సే అందరి ఎదుట మహాత్ముడిపై కాల్పులు జరిపి హత్య చేశారు. మహాత్మా గాంధీ వర్ధంతి రోజును దేశం మొత్తం షహీద్ దివాస్ గా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శనిగరం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బండి రవీందర్ గౌడ్, బండ శ్రీనివాస్ యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు గంగాధర్ రమేష్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సురేఖను కలిసిన ప్రభుత్వ ఉపాధ్యాయ డాక్టరేట్ యూనియన్ బాధ్యులు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

ప్రభుత్వ ఉపాధ్యాయ డాక్టరేట్ యూనియన్ బాధ్యులు మంగళవారం మంత్రి పేషీ యందు కలిసి, ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ సుమారు 25 సంవత్సరాల అనుభవం కలిగి, ఉన్నత విద్య అర్హతలైన పిహెచ్డి పొందిన జిటిడియు సభ్యులు ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాలలో డైట్ ఎస్సీ ఈఆర్టి వంటి సంస్థలలో వారి సేవలను వినియోగించుకోవాలని మంత్రినీ కోరారు. ఈ సందర్భంగా జిటిడియు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొమ్మర కుమారస్వామి మాట్లాడుతూ కాంట్రాక్టు లెక్చరర్స్ ను రెగ్యులరైజ్ చేసిన సంగతి విధితమే. అదేవిధంగా విద్య వ్యవస్థను పటిష్టం చేయడం కోసం ప్రభుత్వ ఉపాధ్యాయులైన మా సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం పడదని తెలిపారు. దీనికి స్పందించిన మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ మీ న్యాయమైన అంశాన్ని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.సత్యం, డాక్టర్ మలహ్రావు, డాక్టర్ బి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ రూరల్ సీఐగా శ్రీధర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా

ఆర్మూర్ రూరల్ సీఐగా శ్రీధర్ రెడ్డి బాల్కొండలో పదవి బాధ్యతలు స్వీకరించినారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజలు ప్రతినిధులు సహకరిం చాలని కోరినారు.

కాంగ్రెస్ ప్రభుత్వానిది 'వంట అయినంక గరిటె తిప్పినట్లు' ఉంది.!

ఉద్యోగ భర్తీ ప్రక్రియను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేస్తే..

కాంగ్రెస్ ప్రభుత్వ ఘనతగా నియామక పత్రాల జారీ పేరిట హడావుడి చేస్తుండటం దౌర్భాగ్యం..

వైద్యారోగ్య మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - సిద్దిపేట జిల్లా ప్రతినిధి

స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు అందించే కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమం 'వంట అయినంక గరిటె తిప్పినట్లు' ఉందని వైద్యారోగ్య మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఉద్యోగ భర్తీ ప్రక్రియను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేస్తే, తమ ప్రభుత్వ ఘనతగా నియామక పత్రాల జారీ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడి చేస్తుండటం దౌర్భాగ్యమన్నారు. ఫిబ్రవరి 1, 2024 న గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇస్తామని పత్రికల సాక్షిగా ప్రచారం చేసిన కాంగ్రెస్, దాని నుంచి విద్యార్థుల దృష్టి మరల్చేందుకే ముందు రోజున స్టాఫ్ నర్సులకు నియామక పత్రాల జారీ కార్యక్రమాన్ని హంగు ఆర్భాటంతో నిర్వహిస్తున్నదన్నారు. చేయని పనులకు డబ్బా కొట్టుకోవడం బదులు, ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలుపై శ్రద్ధ చూపాలని హితవు పలికారు.తెలంగాణ వైద్యారోగ్య రంగాన్ని దేశంలోనే నెంబర్ 1 స్థానానికి చేర్చే లక్ష్యంలో భాగంగా పెద్ద సంఖ్యలో ఆసుపత్రుల నిర్మాణంతో పాటు, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని మా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ క్రమంలో వైద్య సిబ్బంది కొరత లేకుండా ఉండేందుకు మెడికల్, నర్సింగ్, పారామెడికల్, ఫార్మాసిస్టు, ఇతర సిబ్బంది రిక్రూట్మెంట్‌కు శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఇందులో భాగంగా 5,204 స్టాఫ్ నర్స్ పోస్టులకు 2022 డిసెంబర్ 30న నోటిఫికేషన్ విడుదల చేయగా, 2023 జూన్ 22న 1,890 పోస్టులను కలుపుతూ ఉత్తర్వులు జారీ చేసిందని, దీంతో మొత్తం పోస్టుల సంఖ్య 7,094కు పెరిగిందని తెలిపారు. 2023 ఆగస్టు 2న ఉద్యోగాలకు పరీక్ష నిర్వహించి, తుది ఫలితాలు విడుదల చేసే సమయానికి ఎన్నికల కోడ్ మొదలైందని, దీంతో తుది ఫలితాల విడుదలకు తాత్కాలిక ఆటంకం కలిగిందని గుర్తు చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర స్థాయి కార్యక్రమం నిర్వహిస్తూ, నియామక పత్రాలు ఇచ్చే పేరిట హడావుడి చేస్తూ, స్టాఫ్ నర్సు నోటిఫికేషన్ తమ ప్రభుత్వ ఘనతగా ప్రచారం చేసుకుంటున్నదని విమర్శించారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఎప్పుడు?కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామి ప్రకారం, ఏడాదిలోగా 2 లక్షల పోస్టులను భర్తీ చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. మొదటి క్యాబినెట్ సమావేశంలోనే ఆమోదించి, అభ్యర్థులకు ఎలాంటి అప్లికేషన్ ఫీజు లేకుండా, ఏడాదిలోపే అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తామని, అలాగే గతంలో ప్రారంభించిన నియామకాల ప్రక్రియను వాటి షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామని కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ పేరిట పత్రికల్లో ప్రకటనలు విడుదల చేసిందని గుర్తు చేశారు. చెప్పినట్లుగా ఫిబ్రవరి 1వ తేదీన గ్రూప్ 1 నోటిఫికేషన్, అలాగే ఏప్రిల్ 1న గ్రూప్ 2, జూన్ 1న గ్రూప్ 3,4 నియామకాలకు నోటిఫికేషన్, మార్చి1న పోలీసు సహా తరహా యూనిఫాం పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హామీలను నమ్మి ఎదురుచూస్తున్న ఉద్యోగ అభ్యర్థులకు, విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు.

నర్సింగ్ ఆఫీసర్లకు శుభాకాంక్షలు..

స్టాఫ్ నర్సులుగా ఎంపికై బుధవారం నియామక పత్రాలు అందుకోబోతున్న అభ్యర్థులకు హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల మన్ననలు పొందేలా అత్యుత్తమ సేవలందించి, ఉద్యోగంలో రాణించాలని ఆకాంక్షించారు. మొత్తం 7,094 స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేసే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు (ఎంహెచ్ఎస్ఆర్బీ)ని అభినందించారు. మా ప్రభుత్వం నర్సుల సేవలను గుర్తించి, వారి గౌరవాన్ని మరింత పెంచేలా వృత్తి పేరును ఉన్నతీకరించిందని హరీశ్ రావు అన్నారు. స్టాఫ్ నర్స్ ని నర్సింగ్ ఆఫీసర్ గా, హెడ్ నర్స్ ని సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ గా, హెడ్ నర్స్ ని సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ గా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 2ను డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్ గా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 1ను చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ గా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. నర్సు పోస్టుల పేరును మా ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో విడుదల చేసి ఉన్నతీకరించిన ప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా స్టాఫ్ నర్సులుగా పరిగణించడం శోచనీయమన్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

అహింసా, సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మహాత్మా గాంధీ 76వ వర్ధంతి వేడుకను పురస్కరించుకొని ఎంపీడీవో కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాట్లాడుతూ దార్శనికత కలిగిన గాంధీజీ అణగారిన, అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడి చరిత్రలో చెరగని ముద్ర వేశారు.శాంతి, అహింస పద్ధతులను ప్రోత్సహించడంలో ప్రపంచ దేశాలపై మహాత్మా గాంధీ విశేష ప్రభావం చూపాయని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమేష్,ఎంపీఓ సందీప్ కుమార్,జూనియర్ అసిస్టెంట్ నవీన్,సి వో సుదీర్ రెడ్డి,ఏపీఎం మల్లేష్,ఈసీ నాగేష్,టీ ఏ లు దీపిక,నాగమణి,కంప్యూటర్ ఆపరేటర్లు సంతోష,రేణుక, నవీన్ లు మరియు వివిధ శాఖల అధికారులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మండల పట్టభద్రులు ఓటును నమోదు చేసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త- జాజిరెడ్డిగూడెం

నల్లగొండ,ఖమ్మం,వరంగల్ జిల్లా పరిధిలోని పట్టభద్రుల ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోని నిరుద్యోగుల పక్షాన నిలబడి నిజాయితీగా పనిచేసే వ్యక్తిని ఎన్నుకోవాలని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దరూరి యోగానంద చార్యులు అన్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 2023 నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తయి మూడేళు నిండిన పట్టభద్రులు ఫారం 18 ద్వారా ఫిబ్రవరి 6లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటరుగా నమోదు కొరకు డిగ్రీ సర్టిఫికెట్, ఆధార్, ఓటర్ ఐడి కార్డు, పాస్ ఫోటోతో ఆన్లైన్లో దరఖాస్తు చేసి ఆ ఫామ్ పై గెజిటెడ్ అధికారులతో అటెస్టేషన్ చేయించి తహశీల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు సమర్పించి పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించుకోవాలని పట్టభద్రులను కోరారు

జేయన్‌టియూ యూనివర్సిటీ, రిజిస్టార్ డాక్టర్ మంజూరు హుసేన్ పదవి విరమణ

జేయన్ టి యూనివర్సిటీ, హైదరాబాద్ మెకానికల్ విభాగంలో ఒక రోజు జాతీయ సదస్సు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జే యన్ టి యు యూనివర్సిటీ క్యాంపస్ కాలేజీ లో యూనివర్సిటీ రిజిస్టార్ డాక్టర్ మంజూరు హుసేన్ పదవి విరమణ సందర్భంగా మెకానికల్ డిపార్ట్మెంట్ లో జీబీకే రావు సెమినార్ హాల్ లో అడ్వాన్స్ టెక్నాలజీ ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్ అనే అంశం మీద ఒక రోజు జాతీయ సదస్సును కన్వీనర్‌గా మెకానికల్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ డా పి ప్రసన్న నిర్వహణ లో జరిగింది. సదస్సుకు ముఖ్యఅతిథి గా యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి, యూనివర్సిటీ రెక్టర్ డాక్టర్ గోవర్ధన్, యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ మంజూరు హుసేన్, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయ కుమార్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీ నర్సింహా రెడ్డి మెకానికల్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ ఇ.రాంజీ జె ఎన్ టి యూ అల్యూమిని (పూర్వ విద్యార్థి సంఘ) డాక్టర్ హరి ఇప్పన పల్లి పలువురు మంజూరు హుసేన్, పూర్వ విద్యార్థులు, డిపార్ట్మెంట్‌లో పని చేస్తున్న పలువురు ప్రొఫెసర్స్, కాంటాక్ట్ అధ్యాపకులు పాలొగొన్నారు. ఇట్టి సెమినార్ లో 30కి పైగా పేపర్ ప్రజంటేషన్ వివిధ అంశాలమీద చర్చకు రావడం జరిగింది పలువురు అనుభవం గల అధ్యాపకులు మెకానికల్ రంగం లో రావాల్సిన అనేక కొత్త కొత్త మార్పులు పై వారి వారి అభిప్రాయాలు తెలియచేసారు. మెకానికలో రంగం పలు కొత్త ఆవిష్కరణ జరగాలి. యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి, మంజూరు హుసేన్ పదవి విరమణ సందర్భంగా వారు ఎక్కడ పని చేసిన కూడా అంకిత భావం తో తన పని తాను చేసుకొని పోయే వ్యక్తి గా ఆయా పదవులకు గౌరవం తెచ్చేలా బాధ్యత లను ఎప్పుడు మరువకుండాసాగిపోతాయి. డైరేక్టర్ డాక్టర్ మంజూరు హుసేన్ ద్వారా ఆయా పదవుల్లో ఎలా నడుచుకుంటూ పోవాలి అన్న విషయం అందరూ నేర్చుకో వాలి అన్నారు. ప్రిన్సిపాల్ కె విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మంజూరు హుసేన్ వ్యక్తిత్వం మంచిది, తోటి అధ్యాపకుల కు ఎలాంటి సమస్య వచ్చిన సబ్జెక్టు పరమైన విషయాలు విద్యార్థులకు సున్నితం గా విషయాలు అర్థం చేసుకునే లా ఎలా భోదన చేయాలో తెలియ చేసేవారు సీనియర్ జూనియర్ అన్న బేధం లేకుండా ఉండే వారు. మెకానికల్ డిపార్ట్మెంట్ లో సీనియర్ ప్రొఫెసర్ గా ఉండి ఆంధ్రప్రదేశ్ లో వైస్సార్ కడప జిల్లా లో ఆర్కే టేక్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ ఆంజనేయప్రసాద్ మంజుర్ హుసేన్ తో తనకు గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రిజిస్టర్ డాక్టర్ మంజూరు హుసేన్ సదస్సు ను ఉదేశించి మాట్లాడుతూ వైస్ ఛాన్స్ లర్ డైరెక్టర్ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, నా తో పని చేసిన నా క్లోలిగ్స్ పూర్వవిద్యార్థులు అన్ని డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న ప్రొఫెసర్స్ ఇతర ఉద్యోగస్తూ లుఅందరి సహాయం తో నేను నా కు ఇచ్చిన పదవిని నిర్వహించడం జరిగింది. మీ అందరి సహాయం లేకపోతే మీ ముందు ఇలా ఉండే వాడిని కాదు, వైస్ ఛాన్స్ లర్ నా పట్ల చూపించి న అభిమానం ఇచ్చిన బాధ్యత కు ప్రత్యేక ధన్యవాదములు అన్నారు. ఒకరోజు నేషనల్ కన్ఫరెన్స్ ను అత్యంత సమవర్ధ వంతంగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా నా తోటి ఆచార్య లు డాక్టర్ పి.ప్రసన్నకి, డాక్టర్ జే. సురేష్ కుమార్ కి ధన్యవాదములు తెలియ చేశారు....

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 31-01-2024

కాళేశ్వరం కుట్రలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌కు భాగస్వామ్యం

బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఎంవి గుణ

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కుట్రలో ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కి సైతం భాగస్వామ్యం ఉందని బిఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎం వెంకటేష్(ఎంవి గుణ) ఆరోపించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సుందర శాల గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే వివేక్ కాళేశ్వరం ప్రాజెక్టు కుట్రలో భాగంగా కేసీఆర్ పై చర్యలు తీసుకోవాలని చేసిన వాక్యాల పై మంగళవారం ఆయన ప్రకటనలో స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాళేశ్వరం ప్రాజెక్టు శంకుస్థాపన మే,2016లో జరిగిందని, అదే సంవత్సరం నవంబర్ లో వివేక్ వెంకటస్వామి ప్రభుత్వ సలహాదారులుగా నియమితులయ్యారని గుర్తు చేశారు. అప్పటి మొదలు 2019 ఎంపీ ఎన్నికల వరకు ఆయన అదే పదవులు కొనసాగి, ఎంపీ టికెట్ దక్కకపోవడంతో ఆయన టిఆర్ఎస్ పార్టీని వీడి, బయటకు వచ్చారన్నారు. జూన్ 2019లో కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రారంభత్సవం జరిగిందని, దాదాపు ప్రాజెక్టు పూర్తి అయ్యే వరకు ఎమ్మెల్యే వివేక్ టిఆర్ఎస్ ప్రభుత్వం లోనే ఉన్నారని తెలిపారు.కేసీఆర్, బాల్క సుమన్, హరీష్ రావు ల తోపాటు తనపై సైతం చర్యలు తీసుకోవాలని వివేక్ చెప్పాలి కానీ, కేవలం కండువా మార్చినంత మాత్రాన ఆ కుట్రలో ఆయనకు భాగస్వామ్యం లేకుండా పోదని ఆరోపించారు.ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామితోపాటు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు లకు సైతం కాళేశ్వరం కుట్రలో భాగమే అన్న విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.

శ్రీకాంత్‌ల జోడికి షటిల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జర్నలిస్ట్ మల్లెపూల నరేంద్ర స్మారకార్థం నిర్వహించిన జర్నలిస్టుల షటిల్ బ్యాడ్మింటన్ టోర్నీలో పి. శ్రీకాంత్, బి. శ్రీకాంత్ ల జోడీ ఛాంపియన్లుగా నిలిచారు. మల్లెపూల నరేంద్ర 33వ వర్ధంతి ని పురస్కరించుకుని స్థానిక ఆఫీసర్స్ క్లబ్ లో షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పి. శ్రీకాంత్, బి. శ్రీకాంత్ వర్సెస్ కే. రాజేష్, మల్లెపూల నరసయ్య జోడీల మధ్య జరిగింది. 15 పాయింట్ల మ్యాచ్ నిర్వహించగా అద్భుతంగా ఆడిన శ్రీకాంత్ ల జోడి టోర్నీ విజేతగా నిలిచారు. జర్నలిస్టు మల్లెపూల నరేంద్ర మెమోరియల్ కమిటీ చైర్మన్ డి. సాయిలు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలను అభినందించారు. సీనియర్ జర్నలిస్టులు చింతల గంగదాసు, జెట్టి గోవిందరాజ్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నీ ఇన్చార్జిలుగా వ్యవహరించారు.

పశు వైద్య సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జనవరి 14 నుంచి 30 వరకు ప్రతి ఏటా జంతు సంక్షేమ పక్షోత్సవాలు నిర్వహణ సందర్భంగా జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక కార్యాలయం కోటగల్లిలో జంతు సంక్షేమం – పౌరుల బాధ్యత అనే అంశంపై పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలో మండల స్థాయి వ్యాసరచన పోటీలలో గెలుపొందిన సుమారు 46 మంది విద్యార్థినీ విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు మండల స్థాయి, జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలు విద్యాశాఖ సహకారంతో పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలుగు, ఆంగ్లము, ఉర్దూ భాషలలో వ్యాసరచన పోటీలు నిర్వహించబడ్డాయి. జిల్లాస్థాయిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ గారిచే బహుమతి ప్రధానం చేయబడతాయని పశుసంవర్ధక అధికారి డాక్టర్ వి. జగన్నాథ చారి తెలిపారు. వ్యాసరచన పోటీలు అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో, పాల్గొన్న విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి జంతు సంక్షేమ ప్రాముఖ్యత గురించి జిల్లా పశువైద్య పశుసంవర్ధక అధికారి డాక్టర్ వి. జగన్నాథ చారి వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ బలీగ్ అహ్మద్, డాక్టర్ బసవ రెడ్డి, డాక్టర్ కైసర్ అహ్మద్, డా అశోక్, పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మారోజు వీరన్న జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

తిరుమలగిరి లో తెలంగాణ మలిదశ ఉద్యమ సాధకులు కామ్రేడ్ మారోజు వీరన్న 62వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎం సి పి ఐ యు తుంగతుర్తి డివిజన్ ఇంచార్జి ఈదురు వీర పాపన్న అన్నారు.ఆయన ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలగిరి మండలంలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్ హాల్ లో జరిగే జయంతి కార్యక్రమానికి కవులు కళాకారులు మేధావులు అభ్యుదయవాదులు ప్రతి ఒక్కరూ హాజరై మారోజు వీరన్న జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మారోజు పాండు, మారోజు సృజన,గుగ్గిళ్ళ వేణు, పూసోజు సోమాచారి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో రహదారి భద్రత కార్యక్రమాలపై డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు భద్రతకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. గత సమావేశంలో సూచించిన విషయాలపై కార్యాచరణ గురించి చర్చించారు. క్షేత్ర అధికారులకు ఇంటిగ్రేటెడ్ రోడ్ ఆక్సిడెంట్ డాటా బేస్ పై శిక్షణ ఇవ్వాలన్నారు. కూడళ్ల విస్తరణ, అభివృద్ధి పనులు చేపట్టాలని ఆయన తెలిపారు. జిల్లాలోని నేషనల్ హైవే పోనూ మిగులు రోడ్ల విస్తరణకు చర్యలు చేపట్టాలన్నారు. క్రొత్తగా చేపట్టిన హైవే ప్రాజెక్టుల వద్ద హెచ్చరిక బోర్డులు, లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. రోడ్ల కిరువైపులా ఆక్రమణల తొలగింపు చేయాలన్నారు. నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, సత్తుపల్లి, మధిర ప్రభుత్వ ఆసుపత్రిల్లో ఉన్న వైద్యులు, వైద్య సదుపాయాల గురించి పోలీస్, ఇతర శాఖలకు అవగాహన కల్పించి, అత్యవసర సమయాల్లో వినియోగించుకొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్కూల్, కళాశాల పిల్లలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. సోలార్ బ్లింకర్లు, రోడ్డు భద్రతా సంబంధ పనులు పూర్తి చేయాలన్నారు. బ్లాక్ స్పాట్ ల వద్ద భద్రత పై చర్యలు చేపట్టాలన్నారు. రోడ్లను ఆక్రమించుకొని, ధాన్యం, మిర్చి తదితర పంటలను ఆరబోసుకుంటున్నారని, దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కేజ్ వీల్స్ లతో రోడ్లు ధ్వంసం అవుతునట్లు, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించి, కేజ్ వీల్ తో రోడ్లపై తిరిగే వాహనాలను సీజ్ చేయాలన్నారు.

జిల్లా రోడ్ సేఫ్టీ కార్యాచరణ అభివృద్ధి చేయాలన్నారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, జంక్షన్ల అభివృద్ధి పై పోలీస్ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో 2023 సంవత్సరంలో 773 ప్రమాదాలు జరగగా, 249 మరణాలు సంభవించాయన్నారు. ప్రమాదం జరగగానే పోలీస్, రవాణా, వైద్య, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, ప్రమాద స్థలికి చేరుకొని, ప్రమాదాలకు కారణాలపై విచారణ చేయాలన్నారు. మలుపుల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. హైవే రహదారుల అభివృద్ధికి నేషనల్ హైవే అధికారులు, ఎసిపిలు జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఆర్ అండ్ బి ఎస్ఇ కె. శ్యామ్ ప్రసాద్, డిసిహెచ్ఓ డా. వెంకటేశ్వర్లు, జిల్లా రవాణాధికారి గౌస్ పాషా, డిపిఓ హరికిషన్, ఏఎస్పీలు గణేష్, బస్వారెడ్డి, టీఎస్ ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం భవాని ప్రసాద్, నేషనల్ హైవే, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఎంపికల ప్రక్రియ పూర్తి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఎంపికల ప్రక్రియ పూర్తయింది. స్కూల్ గేమ్స్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కే. సంగీతరావు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డిఎస్ఏ స్విమ్మింగ్ పూల్ ప్రాంగణంలో గల వెయిట్ లిఫ్టింగ్ హాల్లో ఈ ఎంపికల ప్రక్రియ జరిగింది. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి బాలుర విభాగంలో 20 మంది, బాలికల విభాగంలో ఏడుగురు పాల్గొన్నారు. వీరిని ఎస్ జి ఎఫ్ వెయిట్ కేటగిరీల ఆధారంగా విభజించి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు సంగీత్ రావు తెలిపారు. ఈ పోటీలకు నిజామాబాద్ జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జయపాల్, కామారెడ్డి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ నిర్నేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ కోశాధికారి సంతోష్ ఠాగూర్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వరరావు, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన వారి వివరాలు

బాలుర విభాగంలో 49 కేజీల కేటగిరిలో బి. మనోజ్ జడ్పీహెచ్ఎస్ జిల్లా పరిషత్ హైస్కూల్, 55 కేజీల ఎం. హనుమంతు జడ్పిహెచ్ఎస్ సాలూర, 61 కేజీల కేటగిరిలో వి. సిద్దు

జెడ్పిహెచ్ఎస్ డిచ్పల్లి, 67 కేజీల కేటగిరిలో రాంజీ సింగ్ ఆదర్శ హిందీ విద్యాలయ నిజామాబాద్, 73 కేజీల విభాగంలో ఎస్కే రెహాన్ జెడ్పిహెచ్ఎస్ సాలూర. బాలికల విభాగంలో 45 కేజీల కేటగిరిలో బి. లావణ్య జడ్.పి.హెచ్.ఎస్ కొండాపూర్ (కామారెడ్డి), 49 కేజీల కేటగిరిలో కే. హారిక టిటిడబ్ల్యుఆర్జెసి ఎల్లారెడ్డి, 71 కేజీల కేటగిరి లో ఎం. సింధు టి టి డబ్ల్యూ యు ఆర్ జె సి ఎల్లారెడ్డి, 76 కేజీల కేటగిరిలో జి. మాలతి టీఎస్ ఎంఎస్ రెంజల్ అన్నారు.

ముగిసిన జర్నలిస్టు నరేంద్ర క్రికెట్ టోర్నీ

విజేతలుగా ఆంజనేయులు జట్టు, రన్నరప్ గా శ్రీకాంత్ జట్టు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జర్నలిస్టు మల్లెపూల నరేంద్ర స్మారకార్థం నిర్వహించిన వివిధ క్రీడా పోటీలు విజయవంతంగా పూర్తయ్యాయి. మల్లెపూలు నరేంద్ర మెమోరియల్ కమిటీ ఆధ్వర్యంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన క్రికెట్ టోర్నీలో ఆంజనేయులు వర్సెస్ పి. శ్రీకాంత్ జట్లు ఫైనల్ మ్యాచ్ లో తెలపడ్డాయి. ఇందులో మొదట బ్యాటింగ్ చేసిన ఆంజనేయులు జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 122 పరుగులు చేసింది. ఇందులో ఓపెనింగ్ బ్యాట్స్మెన్ శివా ఠాకూర్ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శించి 7 బౌండరీలు, 3 సిక్సర్లతో 68 పరుగులు చేశాడు. మరో బ్యాట్స్మెన్ సందీప్ 25 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన శ్రీకాంత్ జట్టు నిర్ణీత ఓవర్లలో నాలుగు వికెట్లను కోల్పోయి 98 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఓపెనింగ్ బ్యాట్స్మెన్లు కట్ట సతీష్ 38, శ్యాంసుందర్ 23 పరుగులు చేశారు. బౌలర్లు అభిలాష్, ఆంజనేయులు చెరో వికెట్ పడగొట్టారు. దీంతో ఆంజనేయులు జట్టు 25 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ కు శ్రీనివాసరెడ్డి, సుభాష్ వాగ్మారే అంపైర్లుగా, జయపాల్ స్కోరర్గా వ్యవహరించారు.

తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



తెలంగాణ ప్రగతిశీల యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ పంచా యతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. పట్టణంలోని రాకాసిపేట్‌లో గల డివి జనల్ పంచాయతీ కార్యాలయం ముం దు కార్మికులు ధర్నా చేపట్టి కార్యాల యంలో వినతిపత్రం అందజేశారు. జూలై 6, 2023 నుంచి ఆగస్టు 8వరకు గ్రామ పంచాయతీ కార్మికులు చేసిన సమ్మె కాలపు వేతనాన్ని చెల్లించాలని, వేతన బకాయిలను చెల్లించాలని, ప్రతి నెల మొదటి వారంలో జీతాలను ఇవ్వాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులను వేధించడం మానుకోవాలని వినతి పత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కార్మికులు ఉన్నారు.

ట్రైన్ ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

గూడ్స్ రైలు ఢీకొని ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన ఎడపల్లి మండలంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.మంగళవారం బోధన్– నిజామాబాద్ రైల్వే లైన్ మధ్యలో జానకంపెట్ రైల్వే గేటు వద్ద సుమారు 40నుండి45 సంవత్సరాల వయస్సు గల ఓ గుర్తు తెలియని వ్యక్తిని అటుగా వెళ్తున్న గూడ్స్ ట్రైన్ ఢీకొంది దీంతో అతనికి తీవ్రగాయలై రక్తస్రావం కాగా అది గమనించిన స్థానికులు హుటాహుటిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.డాక్టర్లు అతనిని పరిశీలించగా అప్పటికే అతడు చెందాడని నిర్ధారించారు దీంతో అతడిని ప్రభుత్వాసుపత్రిలోని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసినట్లు రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపారు.మృతుని వివరాలు తెలిసిన వారు రైల్వే పోలీస్ స్టేషను సంప్రదించాలని కోరారు.

హెచ్ వన్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్, వైద్య ఆరోగ్య శాఖ అధికారికి వినతి పత్రం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



వైద్య, ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం ఐఎన్‌టియుహెచ్ వన్ యూనియన్ ఆధ్వర్యంలో సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలో ఆశా కార్యకర్తగా పనిచేసి మృతిచెందిన విజయలక్ష్మి కుటుంబాన్ని ఆదుకొనుట గురించి జిల్లా కలెక్టర్ కి వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సుబ్లేడు పరిదిలో 18 సంవత్సరములు గా ఆశా కార్యకర్త గా పనిచేస్తూ అనారోగ్యం బారిన పడి దురదృష్టవశాత్తు మృతి చెందినవిజయలక్ష్మి కుటుంబాన్ని ఆదుకొనవల్సిందిగా ,మరణించిన ఆశా కార్యకర్త కుటుంబానికి రూ. 10,00,000/– (అక్షరాల పది లక్షల రూపాయలు) లను ఎక్స్ గ్రేషియా, మరియు ఆ కుటుంబంలో ఒకరికి అర్హతను బట్టి కాంట్రాక్టు ఉద్యోగం ఇప్పించాలని ఇలాంటి దురదృష్టకర సంఘటనలు జరిగినప్పుడు దహన సంస్కారములకు రూ. 20,000/– (అక్షరాల ఇరవై వేల రూపాయలు) సహాయం ప్రభుత్వం తరపు నుండి ఇప్పించుటకు ఐ ఎన్ టి యు హెచ్ వన్ యూనియన్ తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ వి కృష్ణారావు మరియు ట్రెజరర్ సందీప్, వైస్ ప్రెసిడెంట్ శివ, ఈసీ మెంబర్లు ఆదిలక్ష్మి, మేరీ, లావణ్య, లక్ష్మి పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 31-01-2024

బిచ్కుందలో కొనసాగుతున్న

అక్రమ మొరం దందా

టైమ్స్ ఆఫ్ వార్త - బిచ్కుంద

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో జరుగుతున్న మొరం మాఫియా వ్యాపారులకు, రెవెన్యూ అధికారుల అండదండలతో పుష్కలంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. మండలంలో మొరం, వ్యాపారం యదేచ్ఛగా సాగుతుంది. మైనింగ్ శాఖ ఎస్ఓసి ఇవ్వాల్సి ఉండగా రెవెన్యూ అధికారులు ఏకంగా మోరం వ్యాపారులతో ఒప్పందాలు కుదుర్చుకొని అనాధికారి కంగా అనుమతులు జారీ చేస్తూ మొరం వ్యాపారులు లూటీ చేసేందుకు కారకులు అవుతున్నారని, ఫలితంగా మొరం మాఫియా వ్యాపారులు రెచ్చిపోతున్నారని మండలంలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమంగా మొరం తరలించడమే కాకుండా తమకు అన్ని అనుమతులు ఉన్నాయంటూ ప్రగ ల్భాలు పలుకుతున్నారు. అనుమతులు చూపించమంటూ గ్రామాల్లో ఎవరైనా అడ్డుకుంటే వారిపై నానా దుర్భాషలాడుతున్నారు. అయితే వీరికి రాజకీయ నాయకులు అండదండలు పుష్కలంగా ఉండబట్టే వీరి ఆటలు సాగుతున్నాయి మండలంలో బహిర్గతంగా చర్చ జరుగుతుంది.

ఒకవైపు మొరం... మరోవైపు మట్టి....

కొందరు రెవెన్యూ అధికారుల అండదండలతో మట్టి, మొరం జోరుగా తవ్వుతున్నట్టు తెలుస్తుంది, సామాన్యుడు తన పొలంలో ఇసుక మెట్టలు , ఎత్తు అంపులను చదును చేసేందుకు గాని పొలాన్ని చదును చేసేకు అనుమతి ఇవ్వని రెవెన్యూ అధికారులు రాజకీయ నాయకులకు మాత్రం ఏదేచ్ఛగా అనుమతులు ఇవ్వడంపై ఇదెక్కడి న్యాయం? రా నాయనా అంటూ మండలంలో ప్రజల విమర్శిస్తుంటే, అధికారులు మాత్రం రాజకీయ నాయకులని, అభివృద్ధి పనుల కోసమే తాము అనుమతులు ఇస్తున్నామని కుంటి సాకులు చెప్తున్నారు.

అనుమతులు లేవు...

మండలంలో మట్టి తవ్వకాలు మైనింగ్ క్యారిలను తలపిస్తున్నాయి. అనుమతులు ఏమీ లేకుండానే అక్రమంగా నిర్మాణాలకు నిత్యం మట్టి , మొరం సరఫరా జరుగుతూనే ఉంది.

ఎలా సాధ్యమవుతుందో అధికారులే సమాధానం చెప్పాలి?

కొంతమంది వంకర బుద్ధి కలిగిన అధికారుల తీరు వల్ల రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా అప్రతిష్ట పాలవుతుంది అని వాదన వినిపిస్తోంది.

ఇక్కడ నుండే మట్టి , మొరం భారీ దందా..

మండలంలోని తక్కడపల్లి, దౌల్తాపూర్, మల్కాపూర్, గోపాన్ పల్లి, , ఈ ప్రాంతాల నుండి మట్టి పెద్ద ఎత్తున నిర్మాణాలకు నిత్యం సరఫరా చేస్తున్నారు. అంతేకాకుండా మొరం తో పాటుగా సిసి వర్క్ ల కోసం ఇసుకను కూడా యదేచ్ఛగా సరఫరా చేస్తున్నారు. ఇంతలా మొరం తవ్వకాలు జరుగుతున్న ఏ ఒక్క దానికి అనుమతులు లేకపోవడం గమనార్హం.

నామ మాత్రంగానే దాడులు...

మండలంలో యదేచ్ఛగా మొరం దందా కొనసాగుతున్న రెవెన్యూ అధికారులకు స్థానికులు సమాచారం ఇచ్చిన తీరికగా మొరం తవ్వకాల దగ్గరికి వెళ్లి దాడులు నిర్వహించాము కానీ అక్కడ ఏమి లేవని కుంటి సాకులు చెప్పి తప్పించుకుంటున్నారు. రెవెన్యూ సిబ్బందికి సమాచారం అందిన వెంటనే మొరం మాఫియా కి తెలిసేలా లీకులు సైతం వెళ్తున్నట్టు చర్చ జరుగుతుంది.

ఉన్నత అధికారులు దృష్టి సారించాలి...

మండలంలో జరుగుతున్న అనధికారిక మొరం, రవాణాపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని మండలంలోని ప్రజలు, యువత,మేధావులు కోరుతున్నారు. అక్రమ మొరం దందా ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయంతో పాటు ప్రకృతి సంపదను దోచుకుంటున్న అక్రమార్కులపై చర్య తీసుకోవాలని, ఇలాగే చూసి చూడనట్టు ఊరుకుంటే ప్రకృతి వనరులను ఇంకా కొల్లగొట్టే ప్రమాదం ఉందని పలువురు వాపోతున్నారు.

ఎస్ హెచ్ వో గా భాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్లు

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

ఇటీవల జారీ చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ల బదిలీ ఉత్తర్వుల నేపథ్యంలో ఈరోజు ఎస్ హెచ్ వో గా భాధ్యతలు స్వీకరించిన ఖమ్మం వన్ టౌన్ సిఐ ఉదయ్ కుమార్, ఖమ్మం టూ టౌన్ సిఐ బాలకృష్ణ, ఖమ్మం త్రీ టౌన్ సిఐ రమేష్, ఖానాపురం హావేలి పోలీస్ స్టేషన్ సిఐ భానుప్రకాశ్, సత్తుపల్లి సిఐ కిరణ్, సీసీయస్ సిఐ సత్యనారాయణ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గారిని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా భాధ్యతలు స్వీకరించిన సిఐలకు పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేశారు.

తప్పుడు ప్రచారం నమ్మొద్దు

బారాస రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్ రెడ్డి.....

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

తప్పుడు ప్రచారం నమ్మొద్దు అని బారాస రాష్ట్ర యువ నాయకుడు పోచారం సురేందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాను పార్టీ మారే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తాను కాంగ్రెస్ లోకి వెళ్తున్నట్టు సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో కొనసాగుతున్న ప్రచారాన్ని బి ఆర్ఎస్ శ్రేణులు నమ్మవద్దని ఆయన సూచించారు.

చలో తిరుమలగిరి మారోజు వీరన్న 62 వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో జన్మించిన మారోజు వీరన్న తెలంగాణ రాష్ట్రంలోనే దళిత బహుజన ఉద్యమ స్ఫూర్తి ప్రదాత తెలంగాణ మలిదశ ఉద్యమ స్థాపికుడు భూమి కోసం గుత్తి కోసం పేదవారికి భూమి ఎన్నో సంవత్సరాల నుండి ప్రజా పోరాటంలో నక్సల్ బరిలో తన చిన్ననాటి నుండే నక్సలిజంతో ఉద్యమాలు చేస్తూ ఎన్నో పోరాటాలను చేసి ఆనాటి పెద్దపెద్ద భూస్వాములను గడగడలాడించిన దున్నేవాందే భూమిగా పేదవారికి కట్టబెట్టి తెలంగాణలో ఉద్యమాలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు ఈరోజు విశ్వబ్రాహ్మణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు మారోజు సృజన మారోజు పాండు వీరన్న పిలుపుమేరకు నేడు తిరుమలగిరిలో వంగపల్లి నరసయ్య ఫంక్షన్ హాల్ లో జరుగు 62వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు కావున సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని పలు మండలాల విప్లవ నాయకులు ప్రజా ప్రతినిధులు పలు అనుబంధ సంఘాల సభ్యులు సిపిఐ న్యూ డెమోక్రసీ నాయకులు పాల్గొని జయప్రదం చేయగలరు.

ప్రతి అసెంబ్లీకి రూ. కోటి

(మొదటి పేజీ తరువాయి)..

అధికారులే తాగునీటి బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని చెప్పారు. సంబంధిత ఇంజినీర్లు అన్ని గ్రామాలకు వెళ్లి నిజనిర్ధారణ బందం చేసినట్టుగానే పక్కాగా తాగునీరు అందని హాబిటేషన్ల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. జలజీవన్ మిషన్ నిధులు రాబట్టుకునేలా కొత్త ప్రతిపాదనలు తయారు చేసి కేంద్రానికి పంపించాలని ఆదేశించారు.

ప్రతి అసెంబ్లీకి రూ. కోటి : ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్(ఎస్‌డీఎఫ్) కింద కేటాయించిన రూ.10 కోట్లలో రూ. కోటిని తాగునీటి అవసరాలకు ఖర్చు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్నీ ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో లభ్యమయ్యే నీటిని ప్రజల తాగునీటి అవసరాలకే మొదటి ప్రాధాన్యంగా అందించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలనీ, వాళ్లకు ఆర్థికంగా చేయూతను అందించే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, హాస్టళ్ల విద్యార్థినీవిద్యార్థులు, పోలీసులకు అందించే యూనిఫారాలు కుట్టించే పనిని ఈ సంఘాల మహిళలకు అప్పగించాలని సూచించారు. అవసరమైతే తగిన శిక్షణను ఇచ్చి వారిని ప్రోత్సహించాలనీ, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

నేటి నుంచి పార్లమెంట్

(మొదటి పేజీ తరువాయి)..

సమావేశంలో మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రపతి పాలనలో ఉన్న జమ్మూ కాశ్మీర్‌కు బడ్జెట్‌ను కూడా నిర్మలా సీతారామన్ ప్రవేశపెడతారని తెలియజేశారు. ఫిబ్రవరి 9న ముగియనున్న 17వ లోక్‌సభ సమావేశాల ప్రధాన అజెండా రాష్ట్రపతి ప్రసంగం, మధ్యంతర బడ్జెట్, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ, దానికి ప్రధాని నరేంద్ర మోడీ సమాధానం అని వివరించారు. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన అఖిల పక్ష సమావేశంలో పలు అంశాలను ప్రతిపక్ష నేతలు ప్రస్తావించారు. బడ్జెట్ సెషన్‌లో నిరుద్యోగిత, అధిక ద్రవ్యోల్బణం, వ్యవసాయ సంక్షోభం, జాతుల మధ్య హింసాకాండ బాధిత మణిపూర్‌లో పరిస్థితి గురించి తమ పార్టీ ప్రస్తావిస్తుందని కాంగ్రెస్ నేత కె సురేష్ తెలిపారు. వివిధ కేంద్ర పథకాల దృష్ట్యా పశ్చిమ బెంగాల్‌కు రావలసిన బకాయిలను కూడా మధ్యంతర బడ్జెట్‌లో ఆర్థిక శాఖ మంత్రి చేర్చాలని తృణమూల్ కాంగ్రెస్ నేత సుదీప్ బందోపాధ్యాయ సూచించారు. 'రాష్ట్రానికి కేంద్ర బకాయిలను సకాలంలో కేటాయించాలని కోరేందుకు ముఖ్యమంత్రి ధర్నాలో కూర్చొనవలసి రావడం దురదృష్టకరం' అని ఆయన అన్నారు. పార్లమెంట్ భవనం సముదాయంలో జరిగిన ఈ సమావేశానికి హాజరైన వారిలో ఎన్‌సిపి అధ్యక్షుడు శరద్ పవార్, జెడి (యు) నేత రామ్‌నాథ్ ఠాకూర్, టిడిపి నేత జయదేవ్ గల్లా కూడా ఉన్నారు. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గేకు ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెస్ ఎంపి ప్రమోద్ తివారి మాట్లాడుతూ, అస్సాంలో రాహుల్ గాంధీ సారథ్యంలో భారత్ జోడో న్యాయ్ యాత్రపై 'దౌర్జన్య పూరిత దాడి', యాత్రపై రాష్ట్ర ప్రభుత్వం విధించిన ఆంక్షల అంశాన్ని తాను ప్రస్తావించినట్లు తెలియజేశారు. 'దేశంలో 'అలిఖిత నియంతృత్వం' నెలకొందని తివారి విమర్శించారు. పార్లమెంట్‌లో తాము వివిధ అంశాలను ప్రస్తావించాలని వివిధ పార్టీల నేతలు భావిస్తుంటారు కనుక ప్రతి సెషన్‌కు ముందు అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయడం సంప్రదాయం.

రూ. 37 వేల కోట్లు కేటాయించండి

(మొదటి పేజీ తరువాయి)..

ఇందిరమ్మ వరద కాలువ, పెద్దవాగు (జగన్నాథపూర్), చనాకా కొరాటా, దేవాదుల, సీతారామ ఎత్తిపోతల పథకాలకు ప్రాధా న్యం ఇవ్వనున్నామని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.

సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్‌సీ(జనరల్) మురళీధర్ రావు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్థల్లో సమ్మె నిషేధం.. : విద్యుత్ సంస్థల్లో మరో ఆరు నెలలపాటు ఎలాంటి సమ్మెలు చేయకుండా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ట్రాన్స్‌కో, జెన్‌కో, దక్షిణ, ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థల్లో సమ్మెను నిషేధిస్తూ ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి రిజ్వీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

సర్పంచులకు పదవి విరమణ ఆత్మీయ వీడ్కోలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని 18 గ్రామాల సర్పంచుల పదవి విరమణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజలక్ష్మి అధ్యక్షతన సర్పంచుల పదవి వీరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ అప్పారావు, జడ్పిటిసి మార్గం బిక్షపతి, ఎమ్మార్వో విజయ్ సాగర్, వైస్ ఎంపీపీ సొప్పరి సోమలక్ష్మి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుదవారంతో సర్పంచుల పదవీకాలం ముగియనుండడంతో వారు గ్రామాలకు చేసిన సేవలకు గుర్తింపుగా మండలంలోని 18గ్రామాల సర్పంచులకు ఆత్మీయ వీడ్కోలు పలికేందుకు ఈ సమావేశంను ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం అన్ని గ్రామాల సర్పంచులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్లు, ఎంపీటీసీలు, మండల ప్రజాపరిషత్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీల ప్రక్రియపై స్టేటస్‌కో

(మొదటి పేజీ తరువాయి)..

చేసే అధికారం కోర్టులకు లేదని చెప్పారు.పిటిషనర్ల తరఫున సీనియర్ అడ్వొకేట్ ఆదిత్య సోంది వాదించారు. హైకోర్టులో పిటిషన్లు విచారణలో ఉండగానే గవర్నర్ నియామకాల ప్రక్రియలో ముందుకు వెళ్లి చట్ట వ్యతిరేకంగా వ్యవహరించారని చెప్పారు. హైకోర్టులో కేసు కారణంగా ఇక్కడ తుది ఉత్తర్వులు వెలువడే వరకు ఎమ్మెల్సీల నియామక ప్రక్రియను కొనసాగించబోమని గవర్నర్ ప్రత్రికా ప్రకటన వెలువరించిన తర్వాత కూడా నియామకాలకు ఆమోదం చెప్పారన్నారు. న్యాయస్థానానికి ఇచ్చిన హామీకి భిన్నంగా గవర్నర్ చర్య ఉందన్నారు. ప్రమాణ స్వీకారం బుధవారం జరుగుతుందని, దీనిని అడ్డుకోవాలని కోరారు. వాదనల తర్వాత హైకోర్టు స్టేటస్‌కో ఆర్డర్ ఇచ్చింది. స్టే ఇవ్వడం లేదని తెలిపింది. విచారణను ఫిబ్రవరి 8కి వాయిదా వేసింది. అప్పటి వరకు స్టేటస్‌కో అర్డర్ ఇస్తున్నట్టు స్పష్టం చేసింది. ఎమ్మెల్సీగా ఇద్దరి పేర్లను గవర్నర్ తిరస్కరించిన వ్యవహారంపై సమగ్ర విచారణ చేస్తామని గత విచారణలో హైకోర్టు ప్రకటించింది. సాంకేతిక అంశాల పేరుతో వ్యాజ్యాలపై విచారణ ముగించబోమని చెప్పింది. గత ప్రభుత్వం శాసనమండలిలో రెండు ఖాళీల భర్తీకి చేసిన సిఫార్సులను గవర్నర్ తిరస్కరించడంపై సమగ్ర న్యాయ విచారణ చేస్తామని చెప్పింది. కేవలం సాంకేతిక కారణాల ఆధారంగా పిటిషన్లపై నిర్ణయం తీసుకోబోమని కూడా చెప్పింది. ఈ పరిస్థితుల్లో ఇద్దరిని ఎమ్మెల్సీగా నియమిస్తూ వెలువడిన ఉత్తర్వులు జారీ కావడంతో హైకోర్టు స్టేటస్‌కో ఆర్డర్ జారీ చేసింది.

హెటిరో పార్థసారథికి విలువైన భూములు

(మొదటి పేజీ తరువాయి)..

విడుదల చేసిన జీవో 140ను నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం.. సాయి సింధు ఫౌండేషన్, క్యాన్సర్, ఇతర ప్రాణాంతక వ్యాధుల కోసం హాస్పిటల్ నిర్మాణం, లాభాపేక్ష లేకుండా 30 సంవత్సరాల కాలానికి లీజు ప్రాతిపదికన భూమి కేటాయించింది. సర్వే నంబర్ 41/14/2లోని భూమికి ఏడాదికి రూ. 1,47,743 లీజు మొత్తాన్ని సాయిసింధూ ఫౌండేషన్ చెల్లించేలా నిర్ణయించింది. హైటెక్‌సిటీకి కూతవేటు దూరంలో ఉన్న 15 ఎకరాల భూమిని గత సర్కారు తమ ఎంపీకి కారు చౌకగా కట్టబెట్టింది. రూ.4 వేల కోట్ల విలువైన భూమిని.. ఏడాదికి ఎకరానికి రూ.2 లక్షల చొప్పున.. మొత్తం రూ.30 లక్షలు చెల్లించేలా లీజుకు ఇచ్చింది. అంతేకాదు.. బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు పార్థసారథిరెడ్డి ట్రస్టీగా ఉన్న సాయిసింధు ఫౌండేషన్‌కు ఎన్నికలకు ముందు గోప్యంగా జారీ చేసిన జీవో ద్వారా ఈ భూమిని ధారాదత్తం చేసిందన్న ఆరోపణలు ఉన్నాయి.

మోడీని నిలువరించడం కాంగ్రెస్‌కే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)..

ఎన్నికలు, ప్రచారం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఎంపీ అభ్యర్థులను నిర్ణయించే అధికారాన్ని ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేకు కట్టబెడుతూ సమావేశం తీర్మానం చేసింది. సోనియాగాంధీ రాష్ట్రం నుంచి పోటీ చేయాలనీ, ప్రజాస్వామికవాదులందరూ ఆమె ఏకగ్రీవ ఎన్నికకు సహకరించాలని కోరింది. ఏఐసీసీ ఇంచార్జి దీపాదాస్ మున్షి, ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్ చౌదరీ, మన్సూర్ అలీఖాన్, విష్ణునాథ్, కార్యనిర్వాహక అధ్యక్షులు, మంత్రులు, సభ్యులు, తదితరులు ఈ భేటీకి హాజరయ్యారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని మోడీ నిలబెట్టుకోలేదన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను కూడా అమలు చేయకుండా పక్కన పడేశారని విమర్శించారు. 'విభజన హామీలను అమలు చేయాలంటూ బీఆర్ఎస్ నేత కేసీఆర్ అడగలేదు. మోడీ అమలు చేయలేదు' ఎద్దేవా చేశారు. గిరిజన యూనిర్సిటీ విషయంలో కేంద్రం నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రతిపేదవాని బ్యాంకు ఖాతాల్లో రూ15 లక్షలు వేస్తామనీ, ప్రతిఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామనీ, రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామనీ, 2022 నాటికల్ల పేదవారికి పక్కా ఇండ్లు నిర్మిస్తామంటూ ఇలా అనేక హామీలు ఇచ్చిన బీజేపీ దేశ ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడాన్ని పక్కనబెట్టి, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం, ప్రభుత్వాలను కూల్చడం వంటి చర్యలకు ఆ పార్టీ పాల్పడుతున్నదని విమర్శించారు. ప్రపంచంలో అత్యధికంగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న దేశంగా ఇండియా అవతరించడం మోడీ ఘనతేనని ఎద్దేవా చేశారు. రైతులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. కేసీఆర్‌ను ఆదర్శంగా తీసుకుని ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వాలను కూల్చడంలో బీజేపీ రికార్డు సృష్టించిందని అన్నారు. దేశ ప్రజల మీద వంద లక్షల కోట్ల అప్పులు మోపారని ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు జరిగితే మోడీ అక్కడికి వెళ్లలేదని విమర్శించారు. 'తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ సచ్చింది. దీనికి మనుగడ లేదు' అని ఎద్దేవా చేశారు. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటయ్యయాంటూ బిల్లా-రంగాలు (కేటీఆర్, హరీశ్‌రావు) అంటున్నారని విమర్శించారు. బీజేపీ సిద్ధాంతంతో పోరాటం చేస్తున్న కాంగ్రెస్.. బీజేపీతో ఎలా స్నేహం చేస్తుందని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో వేసినట్టేనన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే హామీలు నెరవేరుతాయని చెప్పారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో 17 ఎంపీ సీట్లు సాధించాలని పిలుపుని చ్చారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066